నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 08-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 19 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఆకాశంలో పేలిపోయిన స్పేస్ ఎక్స్ రాకెట్

ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ ప్రయోగించిన స్టార్‌షిప్ మెగా రాకెట్ అంతరిక్షంలో పేలిపోయింది. ప్రయోగం విజయవంతమైనా ఆ తర్వాత ఒక్కసారిగా పేలిపోయి చెల్లాచెదురైంది. టెక్సాస్‌లోని బొకాచికాలో నిన్న సాయంత్రం 5.30 గంటలకు స్టార్‌షిప్ రాకెట్‌ను ప్రయోగించారు. తొలుత రాకెట్ విజయవంతంగానే నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఒక్కసారిగా పేలిపోయింది.

## హెూలీ ఏడాదికి ఒక్కసారే..

హెూలీ రంగులు తమకు సరిపడవని భావించే వారు ఆ ఒక్కరోజు ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఉంటే సరిపోతుందని యూపీ పోలీస్ ఆఫీసర్ ఒకరు వ్యాఖ్యానించారు. హెూలీ పండుగ ఏడాదికి ఒక్కసారి మాత్రమే వస్తుందని, శుక్రవారం నమాజ్ ఏటా 52 సార్లు వస్తుందని అన్నారు. రంజాన్, హెూలీ పండుగల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ లోని సంభాల్ ...

## 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

- బదిలీ అయినవారిలో అడిషనల్ డీజీ, ఐజీపీ, డీఐజీలు
- 14 మంది ఎస్పీలకు స్థానచలనం
- ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం




తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. 14 మంది ఎస్పీలకు స్థానచలనం కలిగింది.

## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?

- ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శ
- డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించారని ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందన్న బండి సంజయ్

➤ మిగతా 10వ పేజీలో..

## మార్చి 21న ప్రారంభంకానున్న టెన్త్ ఎగ్జామ్స్

- ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్న పరీక్షలు
- bse.telangana.gov.in వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే అవకాశం

ఈ నెల 21వ తేదీన తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెబ్ సైట్ నుంచి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈరోజు నుంచి హాల్ టికెట్లను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచబోతున్నారు.

## పన్ను ఎగ్గొడుతున్న మై హెూమ్...!



2

- ఏటా గ్రామపంచాయతీ పన్ను రూ.కోట్లలో ఎగవేత
- రూ.1500 కోట్ల ప్రాజెక్టుకి నో టాక్స్
- అపార్ట్మెంట్లకు పన్ను కట్టలేరు
- బిఆర్ఎస్ హయాంలో పరిశ్రమ అనుమతుల కోసం నానా యాగి..
- భూదాన్, సీలింగ్, ప్రభుత్వ, వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలు

మేళ్లచెరువు,మార్చి7,(నిజం చెపుతాం):– సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు పేరిట పంట పొలాలను రైతుల నుండి సేకరించారు. ప్రభుత్వం నుండి వందల ఎకరాల భూములను తీసుకున్నారు. వందల కోట్లతో పరిశ్రమలు నిర్మించారు. బ్యాంకు నుండి వందల కోట్లు రుణాలు పొందారు. స్థానిక వనరులను వినియోగించుకుని భూములు ఇచ్చిన రైతులను గాలికి వదిలేశారు. పరిశ్రమ నిర్మాణాలకు అనుమతులు రాకుండా స్థానికులు అడ్డుకుంటున్నారంటూ నానా యాగి చేశారు. సామ దాన దండోపాయలతో దొడ్డిదారిన పరిశ్రమల ఏర్పాటు పూర్తి చేశారు. అధునాతన హంగులతో వందల కోట్లతో నిర్మించిన పరిశ్రమలకు గ్రామపంచాయతీ పన్ను మాత్రం కట్టడం లేదు.


# డీలిమిటేషన్ తో దక్షిణాదికి అన్యాయం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై స్పందించారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాతినిధ్యం అంతంతమాత్రమేనని, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాదిన వచ్చింది 29 ఎంపీ స్థానాలేనని అన్నారు. దక్షిణాదిన ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీకి అధికారం లేదని, ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని తెలిపారు

- ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి
- ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ
- ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుంది...

హైదరాబాద్,మార్చి7,(నిజం చెపుతాం) అందుకే బీజేపీ ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని... అందుకు డీలిమిటేషన్ అంశాన్ని వాడుకుంటోందని వివరించారు.డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ఆదేశాలతోనే దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని అన్నారు. కేంద్రం మరో 30 ఏళ్ల పాటు డీలిమిటేషన్ ను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణ భారతదేశంలో జనాభా ఏ రీతిలో పెరుగుతుందో చూడాలన్నారు.జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.



10

# కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు అర్థమైంది

- ఎర్రవెల్లి ఫాం హౌస్ లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం
- ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు
- బీఆర్ఎస్ తోనే తమకు రక్షణ అని ప్రజలు భావిస్తున్నారు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- వరంగల్ లో లక్ష మందితో సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం



10

# బకాయిల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దు...

- ఉద్యోగుల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం
- తమ డిమాండ్లను భట్టి ముందుంచిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు
- రూ.8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని భట్టి హామీ
- ఏప్రిల్ నుంచి నెలకు రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



10

# ఏపీ ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం...

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం



అమరావతి,మార్చి7,(నిజం చెపుతాం) ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది.మంత్రివర్గం ఆమోదం తెలిపింది..

# ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

- ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ఇవ్వనున్నట్లు ప్రకటించిన మంత్రి పొన్నం
- 600 బస్సులను మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపదికన తీసుకోనున్న ప్రభుత్వం
- తొలి దశ బస్సులను రేపు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి7,(నిజం చెపుతాం) తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఉద్యోగులు 2.5 శాతం డీఏ ఇవ్వనున్నట్టు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ డీఏ కారణంగా ప్రతి నెల ఆర్టీసీపై రూ. 3.6 కోట్ల అదనపు భారం పడనుంది. రేపు మహిళా దినోత్సవం సందర్భంగా డీఏ అమలులోకి వస్తుందని మంత్రి చెప్పారు. మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు.





10

# హైడ్రా, ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో హైదరాబాద్‌లో అరాచకం

- అధికారం కోసం ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని ఆదాయం కోసం ముద్దు అంటారని ఎద్దేవా
- మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేశారని విమర్శ
- ఇలాంటి చర్యల వల్ల రిజిస్ట్రేషన్లు పడిపోయాయన్న కేటీఆర్

# పన్ను ఎగ్గొడుతున్న మై హెూమ్...!

## ఏటా గ్రామపంచాయతీ పన్ను రూ.కోట్లలో ఎగవేత

- రూ.1500 కోట్ల ప్రాజెక్టుకి నో టాక్స్
- అపార్ట్మెంట్లకు పన్ను కడ్తలేరు
- బిఆర్ఎస్ హయాంలో పరిశ్రమ అనుమతుల కోసం నానా యాగి..
- భూధాన్, సీలింగ్, ప్రభుత్వ, వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలు
- దొడ్డి దారిన ఎన్నికల ఫలితాల రోజు 2-12-2023 న అనుమతులు జారీ
- గడిచిన రెండేళ్లుగా పన్ను వసూలు చేయని అధికారులు
- పన్ను వసూళ్లలో చేతివాటం ప్రదర్శిస్తున్న అధికార యంత్రాంగం...



**మేళ్లచెరువు,మార్చి7,(నిజం చెప్తుతాం):-** సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు పేరిట పంట పొలాలను రైతుల నుండి సేకరించారు. ప్రభుత్వం నుండి వందల ఎకరాల భూములను తీసుకున్నారు. వందల కోట్లతో పరిశ్రమలు నిర్మించారు. బ్యాంకు నుండి వందల కోట్లు రుణాలు పొందారు. స్థానిక వనరులను వినియోగించుకుని భూములు ఇచ్చిన రైతులను గాలికి వదిలేశారు. పరిశ్రమ నిర్మాణాలకు అనుమతులు రాకుండా స్థానికులు అడ్డుకుంటున్నారంటూ నానా యాగి చేశారు. సామ దాన దండోపాయలతో దొడ్డిదారిన పరిశ్రమల ఏర్పాటు పూర్తి చేశారు. అధునాతన హంగులతో వందల కోట్లతో నిర్మించిన పరిశ్రమలకు గ్రామపంచాయతీ పన్ను మాత్రం కట్టడం లేదు. దీంతో ఆ గ్రామపంచాయతీలు ఆదాయం లేక అభివృద్ధికి నోచుకోక వెనకబాటుతనానికి గురైతున్నాయి.ప్రభుత్వం ఏదైనా పన్ను మాత్రం చెల్లించడం లేదు నా పరిశ్రమ యాజమాన్యం... అధికార యంత్రాంగం సైతం పన్ను వసూలు చేయడం పక్కనపెట్టి తమ సొంత జేబులు నింపుకునే పనిలో పడ్డారు.. దీంతో ఆ మేజర్ గ్రామపంచాయతీకి ఏటా రూ.కోట్లలో నష్టం వాటిల్లుతుంది... చివరికి ఆ పరిశ్రమ వాళ్లు కట్టిందే టాక్స్... చెప్పిందే చట్టం అన్న చందంగా మారింది.400 ఎకరాల్లో సిమెంట్ పరిశ్రమ నిర్మించుకున్నా.. పన్ను కట్టేది మాత్రం 40 ఎకరాలకు కూడా లేదు.

# పన్ను ఎగ్గొడుతున్న మై హెూమ్...!



ట్టిగా పరిశీలిస్తే అసలు గ్రామపంచాయతీ టాక్స్ ఏ లెక్క ప్రకారం కడుతున్నారో రికార్డు కూడా గ్రామపంచాయతీలో లభించదు అంటే ఆశ్చర్యం ఏమీ కాదు.. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మేజర్ గ్రామపంచాయతీ పన్ను వసూళ్లలో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రత్యేక కథనం.

### పన్ను వసూళ్ల లెక్కేది..!

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో రూ.10 లక్షలు విలువైన ఇంటికి రూ.1200 రూపాయలు చొప్పున సామాన్య ఇంటి యజమాని నుండి ఇంటి పన్ను వసూలు చేస్తున్నారు. అంటే సుమారు 121 గజాల విస్తీర్ణంలో నిర్మించుకున్న ఇంటికి, ఇంటి నిర్మాణ విలువంభూమి జాగా విలువను లెక్కించి ఆ యొక్క ఇంటి విలువను లెక్క కడతారు. ఇంటి విలువలో వందకు 0.12పైసలు చొప్పున గ్రామపంచాయతీ పన్ను వసూలు చేస్తున్నారు. గ్రామపంచాయతీ పన్ను మొత్తంలో 6 శాతం అదనంగా గ్రంథాలయ పన్ను వసూలు చేస్తున్నారు.అందాజా 10 లక్షలు విలువైన నివాస గృహానికి రూ.1200 చొప్పున పన్ను వసూలు చేస్తుండగా,అదే రూ.10 లక్షలు విలువైన కమర్షియల్ నిర్మాణానికి రూ.2500 చొప్పున పన్ను వసూలు చేస్తున్నారు. ఈ చొప్పున మేళ్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 3300 ఇండ్లకు గాను ఏటా రూ.30 లక్షలు వరకు పన్ను వసూలు అవుతుంది.ఇండ్ల నిర్మాణ విస్తీర్ణం అందాజాగా 200 ఎకరాల వరకు ఉండవచ్చు.అయితే ఇదే గ్రామపంచాయతీ పరిధిలో మైహెూం సిమెంట్ పరిశ్రమ 400 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించుకున్నారు. ఈ పరిశ్రమ నిర్మాణం విలువ అందజా సుమారు రూ.3000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. రూ.3000 కోట్ల విలువైన సిమెంట్ పరిశ్రమకు తక్కువలో తక్కువ రూ.6-9 కోట్ల వరకు ఏటా గ్రామ పంచాయతీ పన్ను వసూలు చేయాల్సి ఉన్న ఏడాదికి కేవలం రూ.25లక్షలు మాత్రమే మైహెూం సంస్థ నుండి పన్ను వసూలు చేస్తున్నారు. అయితే ఈ రూ.25 లక్షలు కూడా ఏ లెక్క ప్రకారం వసూలు చేస్తున్నారో అన్న వివరాలు గ్రామపంచాయతీ అధికారుల వద్ద పన్నువసుల్ల లెక్కలేదు.మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ మేళ్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలో ఎంత విస్తీర్ణంలో నిర్మించారు...? మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ విలువ ఎంత..? సిమెంట్ పరిశ్రమకు పన్ను ఏ విధంగా లెక్క కట్టారు...? ఏ విధంగా పన్ను వసూలు చేస్తున్నారు..? అన్న ప్రశ్నలకు గ్రామపంచాయతీ వద్ద లెక్కలు లేకపోవడం గమనార్హం. గుడ్డిగా ఏటా రూ.25 లక్షల రూపాయలు పన్ను వసూలు చేస్తున్నారు. గడిచిన ఎనిమిదేళ్ల క్రితం నుండి ఇదే రూ.25 లక్షల చొప్పున పన్ను వసూలు చేస్తున్నారు. ప్రతి ఐదేళ్లకోసారి రికార్డులను రివిజన్ చేయాల్సి ఉన్నా 8 ఏళ్లుగా కనీసం మైహెూమ్ సిమెంట్ సంస్థ రికార్డులను కూడా పరిశీలించకపోవడం గమనార్హం.

### రూ.1500 కోట్ల ప్రాజెక్టుకు, అపార్ట్మెంట్లకు నో టాక్స్...

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామపంచాయతీ పరిధిలో 2022 సంవత్సరంలో సుమారు రూ.1500 కోట్ల అంచనా వ్యయంతో మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ యూనిట్-%×ు% ప్లాంట్ ను నిర్మించింది. ఈ పరిశ్రమకు పర్యావరణ అనుమతులు, గ్రామపంచాయతీ నుండి ఎన్ఓసి 2017కు ముందే తీసుకోగా 2022 సంవత్సరంలో నిర్మాణ పనులు మొదలుపెట్టారు. నిర్మాణ సమయంలో గ్రామపంచాయతీ నుండి లేఔట్ అనుమతులు తీసుకోలేదంటూ పంచాయతీరాజ్ శాఖ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు నిర్మాణ పనులను అడ్డుకున్నారు.భూదాన్,సీలింగ్, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు అంటూ పనులను నిలిపివేశారు. అప్పట్లో నానాయాగి చేసిన మైహెూమ్ సిమెంట్ సంస్థ పరిశ్రమలు కట్టకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రభుత్వం అడ్డుకుంటుంది అంటూ ప్రెస్ మీట్ లు పెట్టి స్థానికులపై ఆడిపోసుకున్నారు. నిర్మాణ వివరాలు, విస్తీర్ణం, ఎన్ఓసీలు చూపించకుండానే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేశారు. పూర్తిచేసిన ప్రాజెక్టుకుదొడ్డి దారిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల రోజు 2-12-2023న యూనిట్-%×ు% ప్రాజెక్టుకు,400 మంది నివాస ఉండే అపార్ట్మెంట్లకు నిర్మాణం పూర్తయినట్లుగా ధ్రువీకరణ పత్రాలు, నిర్మాణాలకు ఇంటి నెంబర్లు గ్రామపంచాయతీ నుండి పొందారు.

### రెండేళ్లుగా టాక్స్ కట్టని మైహెూమ్ ...

2-12-2023న మై హెూమ్ సిమెంట్ సంస్థ యూనిట్-4 ప్రాజెక్టు, అపార్ట్మెంట్ల నిర్మాణం పూర్తయినట్లుగా గ్రామపంచాయతీ నుండి ఆక్యుపెన్సి సర్టిఫికెట్, నిర్మాణాలకు ఇంటి నెంబర్లు జారీచేశారు. కానీ ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లో ఏ ఏ సర్వే నెంబర్లు గల భూమిలో, ఎంత విస్తీర్ణంలో యూనిట్-4 సిమెంట్ పరిశ్రమ, అపార్ట్మెంట్ నిర్మాణాలు చేపట్టారన్న వివరాలు లేకుండానే ఇంటి నెంబర్లు జారీచేశారు. ఇంటి నెంబర్లు జారీ చేయబడిన నిర్మాణాలకు 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు పన్ను వసూలు చేయాల్సి ఉన్నా రెండేళ్లుగా కనీసం గ్రామపంచాయతీ అధికారులు మైహెూమ్ సంస్థను పన్ను అడగలేదు... మైహెూమ్ పన్ను చెల్లించడం లేదు. ఎప్పటి మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రూ.25 లక్షల రూపాయల పన్ను గత జనవరిలో చెల్లించారు.

### యూనిట్-4 ప్లాంట్ కు రూ.1000కోట్లు బ్యాంకు రుణం..

రూ.1500 కోట్లతో నిర్మించిన మైహెూమ్ సిమెంట్స్ యూనిట్-4 ప్లాంట్ కు ఆ సంస్థ సుమారు 80 ఎకరాలు విస్తీర్ణంలో ప్లాంట్ నిర్మాణానికి రూ.1000 కోట్లు బ్యాంకు రుణం పొందారు. బ్యాంకు రునం మంజూరు చేసిన విలువ ప్రకారమైన గ్రామపంచాయతీ లెక్క కట్టి రూ.1000కోట్ల విలువైన నిర్మాణాలకు గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాల్సి ఉన్న మైహెూమ్ సంస్థ నుండి పన్ను వసూలు చేయడం లేదు.దీంతో మేళ్లచెరువు గ్రామపంచాయతీకి ఏటా రూ.5 కోట్ల మేర నష్టం వాటిల్లుతున్నట్లు ఓ అంచనా. ఈ యూనిట్-4 ప్రాజెక్టుకు రెండేళ్లుగా పన్ను వసూలు చేయకుండా వ్యక్తిగతంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు,సిబ్బంది టాక్స్ డబ్బును తమ జేబులు నింపుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ యూనిట్-1, యూనిట్-2, యూనిట్-3, పవర్ ప్లాంట్ లు ఇతర గత-పాత నిర్మాణానికి సంబంధించిన వివరాలు అందుబాటులో లేనప్పటికీ, ప్రస్తుతం అనగా గడిచిన రెండేళ్ల క్రితం అనుమతులు జారీ చేసిన రూ.1500కోట్ల విలువైన యూనిట్-4 ప్లాంటుకు, అపార్ట్మెంట్లకు పన్ను వసూలు చేయకపోవడం వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. ఏటా రూ.6-9 కోట్ల మేరా పన్ను రూపంలో గ్రామ పంచాయతీకి ఆదాయం రావాల్సి ఉన్న తూతూ మంత్రంగా రూ.24 లక్షలు మాత్రమే పన్ను వసూలు చేయడం పట్ల భారీ కుట్ర దాగి ఉన్నట్లు సమాచారం. దీంతో గత కొన్నేళ్లుగా మేళ్లచెరువు గ్రామపంచాయతీ ఎదుగు బదులు లేకుండా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మేళ్లచెరువు గ్రామపంచాయతీలో చోటుచేసుకుంటున్న పన్ను వసుళ్ల అవకతవకలపై విచారణ జరిపి పన్ను వసూలు చేసి గ్రామపంచాయతీ ఆదాయం పెంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఏళ్ల తరబడి గ్రామపంచాయతీ పన్ను డబ్బులను తమ సొంత ఖర్చులకోసం వినియోగించుకుంటున్న అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## యూనిట్-4 ప్లాంట్ సిమెంట్ ఉత్పత్తి నిలుపుదల చేయాలి

**-కమతం నాగార్జున**

మేళ్లచెరువు:- గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి గ్రామపంచాయతీ పన్ను చెల్లించకుండా నడుస్తున్నమైహెూమ్ సిమెంట్స్ పరిశ్రమ యూనిట్-4 ప్లాంట్ సిమెంటు ఉత్పత్తిని బేషరతుగా నిలుపుదల చేయాలంటూ స్థానిక న్యాయవాది క్రమతం నాగార్జున పంచాయతీ కార్యదర్శి షేక్ ఫరీద్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ గ్రామంలో సామాన్యుడు నుండి ముక్కు పిండి పంచాయతీ పన్ను వసూలు చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మైహెూం సంస్థ నుండి పన్ను వసూలు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమో చెప్పాలని డిమాండ్ చేశారు. యూనిట్-4 సిమెంట్ ప్లాంట్ కు అనుమతులు జారీ చేసిన గ్రామపంచాయతీ రెండు సంవత్సరాలుగా కనీసం గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రూ.1500 కోట్ల విలువచేసే మైహెూమ్ సిమెంట్స్ యూనిట్-4 ప్లాంట్ కు గ్రామపంచాయతీ పన్ను ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా పన్ను వసూలు చేయకపోవడంపై గ్రామపంచాయతీ అధికారుల తీరుపై ఆయన అభ్యంతరం వ్యక్తం



చేశారు. మైహెూమ్ సిమెంట్స్ సంస్థ గ్రామపంచాయతీ పన్ను చెల్లించకపోవడం వల్లనే మేళ్లచెరువు గ్రామపంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం మైహెూమ్ సిమెంట్స్ సంస్థ నుండి గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని ఆయన గ్రామపంచాయతీ అధికారులు కోరారు. పన్ను చెల్లించేంతవరకు మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ సిమెంట్ ఉత్పత్తిని వెంటనే నిలుపుదల చేయాలని ఆయన కోరారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఉప్పల్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 7 (నిజం చెబుతాం )డి పి ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు మరియు ఏ ఈ ఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణలోశు క్రవారం మధ్యాహ్నం అనగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉప్పల్ సిబ్బందితో కలిసి రామంతాపూర్ ఉప్పల్ పరిసర ప్రాంతలో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని చర్చ కాలనీ, రామంతాపూర్ లో పట్టుకున్నారు %ూా%1: సూరత బెహెరా %ూ/శీ%. ప్రహ్లాద బెహేర, %=/శీ%. చర్చ కాలనీ, రామంతపూర్, ఉప్పల్ వద్ద నుంచి (2.150) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను ఒరిస్సా బార్డర్ నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం



పొందుతున్నాడు.కేసులో పాల్గొన్న అధికారులు1. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్2. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్,3. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవ లాల్ భవన్ నిర్మాణం ఇండస్ట్రియల్ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 7 (నిజం చెబుతాం)హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెలుగు గుట్ట వద్ద 40 లక్ష రూపాయల నిధులతో మంజూరు ఐన సేవ లాల్ భవనం నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఇండస్ట్రియల్ ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మంజూరు కాపీ నీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత కేతవత్ సొంలాల్ నాయక్, భూక్యా భీమా నాయక్, రాజు నాయక్, రవి నాయక్, కిషోర్ నాయక్, మాలు నాయక్,. పద్తియ నాయక్, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి లారీబోల్తా



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): సామర్లకోట కాకినాడ రోడ్డు మాధవపట్నం సమీపాన సరుకుల లోడుతో డిమార్ట్ కు వెళు న్న లారీ అదుపు తప్పి బోల్తా కొట్టిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. దీంతో సామర్లకోట కాకినాడ రోడ్డులో ట్రాపిక్ సమస్య ఏర్పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు విజయవాడ నుండి కాకినాడ డీమార్ట్ కు సరుకులు లోడుతో వెళ్తున్న లారీ సామర్లకోట మండలం మాధవపట్నం సమీపాన అదుపుతప్పి బోల్తా కొట్టిందన్నారు. గాయపడిన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రి తరలించారమన్నారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పోలీసు సిబ్బంది ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా, క్రేన్ తో లారీను పక్కకు తప్పించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# వైసీపీ ప్రభుత్వంలో ఆడుదాం-ఆంధ్ర లో మాజీ మంత్రి రోజా అవినీతి బట్టబయలు




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):గత వైఎస్ ఆర్ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా' అవినీతి అక్రమాలపై స్వతంత్ర విచారణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్... ఇచ్చింది. రాష్ట్రంలో వైసీపీ పాలనలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రి రోజా "ఆడుదాం ఆంధ్ర"కార్యక్రమాలలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఉమ్మడి కూటమి ప్రభుత్వ నివేదికలు ప్రకారం గమనించింది. గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారిని ఎవరిని వదలకుండా ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోంది. గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారు ఎవరు తప్పించు కోకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు విశ్వసనీయ సమాచారం. గత ప్రభుత్వ హయాంలో "ఆడుదాం ఆంధ్రా"కార్యక్రమం ద్వారా జరిగిన అవినీతి అక్రమాలు, అవకతవకలపై శాసన మండలిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేయడంతో, స్వతంత్ర విచారణ కమిటీ వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున కీలక ప్రకటన చేశారు. 45 రోజుల్లో సభకు నివేదిక అందిస్తామని సంబంధిత శాఖ మంత్రి రాంప్రసాద్ సభలో పేర్కొనడం, మాజీ మంత్రి రోజాకు త్వరలోనే నోటీసులు రావడం కాయమనే ఊహ గానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల సామజిక మాధ్యమాల్లో "ఆడుదాం ఆంధ్ర" లో అవినీతి అక్రమాలు జరగలేదని రోజాకు ప్రభుత్వం క్లీన్ చిట్ ఇచ్చింది అంటూ వచ్చిన ఫేక్ ప్రచారాలపై ప్రభుత్వం ఆరాతీసి, సంభందించిన వ్యక్తులపై శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని ఆయన వెల్లడించారు.

# అసిస్ట్ , కె ఎన్ ఆర్ సంస్థల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా 300 మందికి నిత్యవసరకులు పంపిణీ



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 07 చిలకలూరిపేట లోని ప్రముఖ స్వచ్ఛంధ సేవా సంస్థ అసిస్ట్ మరియు %ఖచీూ%- హైదరాబాద్ సంస్థ ల ద్వారా చిలకలూరిపేట లోని సుభానినగర్ నందు గల 300 మంది ఒంటరి మహిళలకు రంజాన్ మాసం ప్రారంభం అయినందున ఒక్కొక్కరికి %=ం% 3,000/- ల విలువ కలిగిన 13 రకాల సరుకులను %=ం% 9,00,000/- ల ఖర్చుతో ఉచితంగా ఇవ్వటం జరిగింది. రంజాన్ మాసంలో తమ కుటుంబాలను ఆదుకున్నందుకు ఒంటరి మహిళలు ఆనందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అధినేత %ణతీ% జాష్టి రంగారావు, అసోసియేట్ డైరెక్టర్ %జీ% విష్ణుప్రియ, %ఖచీూ% సంస్థ నుండి అస్మా మరియు వారి సిబ్బంది, అసిస్ట్ మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణలో అబాకస్ పోటీలు



తూర్పుగోదావరి జిల్లా మార్చి 7 నిజం చెప్తా న్యూస్ అనపర్తి :నారాయణ స్కూల్ నందు ఏ జి ఏమ్ షేక్ అలీషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు అబాకస్ పోటీల్లో ఫైనల్ లెవెల్లో పిల్లలు మంచి ప్రతిభని కనబర్చారు. ప్రిన్సిపాల్ నందకుమార్ మాట్లాడుతూ పిల్లలు గణిత శాస్త్రంలో మరింత నైపుణ్యం సంపాదించడానికి ఇటువంటి కార్యక్రమాలు నారాయణ సంస్థ చేస్తుందని తెలియజేసి విజేతలకు మెమంటోస్, సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్స్కిల్ హెడ్ షకీల్ ,, అర్ అండ్ హెడ్ సుస్మిత , హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ సుభద్ర , శివ వైస్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, జోనల్ కో ఆర్డినేటర్ సుశీల మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఆటోల పార్కింగ్...

అడ్డగోలుగా ఆటోల పార్కింగ్మచిలీపట్నం,మార్చి7,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో అసలే ఇరుకైన రోడ్లు,వాహనాల రాక పోకాలకు సైతం ఇబ్బందులే,దానికితోడు ఎక్కడ పడితే అక్కడ వాహనాల పార్కింగ్,వాహనాలను నడపాలన్నా,నడిచి వెళ్ళాలన్నా ప్రజలకు తలనెప్పే. మచిలీపట్నం లోని ప్రధాన కూడలి కోనేరు సెంటర్ కు నాలుగు దిక్కులా వున్న వాణిజ్య సముదాయాలు ఉన్న రహదారుల పరిస్థితి.పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెద్ద తల నొప్పిగా మారింది.గత కొన్ని సంవత్స రాలుగా ఇది పెరుగుతొంది తప్పితే సమస్య పరిష్కారానికి ఎక్కడా చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడటం లేదు.ప్రధాన రహదారుల వెంబడి ఉన్న సమస్య అటుంచితే కోనేరు సెంటర్ కు నాలుగు పక్కలా వుండే వాణిజ్య సముదాయాల రహదారుల్లో సైతం ట్రాఫిక్ సమస్య ప్రజలకు తలనెప్పిగా మారింది . అందుకు ప్రధాన కారణం ఆటోల పార్కింగ్.ఆటో డ్రైవర్లు ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు అడ్డ దిడ్డంగా పెడుతున్నారు.ప్రతినిత్యం వేలమంది ప్రజలు తమ కొనుగోలు నిమిత్తం కోనేరు సెంటర్ పరిసరాలకు వస్తుంటారు.ఇక్కడ చేపల మార్కెట్,బంగారం షాపులు,పచారీ కోట్లు,బట్టల కోట్లు పెద్దసంఖ్యలో వున్నాయి.పట్టణానికి తలమానికం వంటిది ఈ ప్రాంతం.అటువంటి ప్రదేశాల్లో సహజంగానే ట్రాఫిక్ ఎక్కువగానే వుంటుంది.సమస్య ఏమిటంటే ఇక్కడ వుండే రహదారులు చాలా ఇరుకైనవి.రెండు వాహనాలు ఎదురు ఎదురుగా వస్తే జాగ్రత్తగా వెళ్లాల్సి వుంటుంది.అటువంటి చిన్న రోడ్లపై ఆటో డ్రైవర్లు చాలా నిర్లక్ష్యంగా తమ బడ్లను నిలిపివేసి ప్రయాణికుల కోసం ఎదురు చూస్తుంటారు.దీనిలో కూడా ఎవరి ఆత్రం వారిది.వచ్చే ప్రయాణీకులు తమ ఆటోలోనే ఎక్కాలన్న ఆత్రుతతో రోడ్డుపై నుంచే డ్రైవర్లు ప్రయాణికులను పిలుస్తుంటారు.ఒక్కొక్క సారి నడవటానికి సైతం కూడా లేకుండా ఆటోలను నిలిపి వేస్తున్నారు.అదేమని ఎవరైనా ప్రశ్నిస్తే చాలు ఎక్కువశాతం మంది ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా,పొగరుగా సమాధానం చెపుతున్నారని ప్రజలు వాపోతున్నారు.మహిళలు అన్న ధ్యాస కూడా లేకుండా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా కోనేరు సెంటర్ కు సమీపంలో వున్న చేపల మార్కెట్ కు వెళ్ళే రహదారులు చాలా ఇరుకుగా వుంటాయి.వెడల్పు తక్కువకుడా.సరుకులు దింపడానికి గాని,సరుకులు ఎక్కించటానికి గాని ఆటోలు ఎక్కువగా వస్తుంటాయి.వచ్చిన ఆటోలను ఎక్కడపడితే అక్కడ నిలిపి వేయటం,అడ్డగోలుగా పార్కింగ్ చేయటం చేస్తున్నారు.అడిగే వారు,ప్రశ్నించే వారు లేకపోవటంతో ఇక్కడకు వచ్చే ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారింది.మున్సిపల్ అధికారులు కానీ,పోలీసులు కానీ వీరిని నియంత్రించ లేకపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు.అసలు ఏమాత్రం పట్టించుకోకుండా వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఆటో డ్రైవర్లు లెక్కలేని తనంగా వుండటం ఇది కొత్తకాదు.నేడు పట్టణంలో ఆటోల సంఖ్య బాగాపెరిగింది. వేల సంఖ్యలోనే వుంటాయి. ఇరుకు రోడ్లపై అడ్డగోలుగా ఆటోలు పెడుతున్న మున్సిపల్, పోలీస్ అధికారులు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

# 2కె- రన్ ను ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 7 :- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు 1వ తేదీ నుండి కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరగచున్నాయి.ఈ కార్యక్రమాలను మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించుచున్నారు.ఈ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం కాకినాడ పట్టణంలో నాగమల్లి తోట నుండి భానుగుడి సెంటర్ వరకు 2 కిలో మీటర్లు పరుగు (2కె - రన్) ను కాకినాడ జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ. విజయకుమారి, అదనపు ఎస్పి ఏఆర్. శ్రీనివాసరావు, కాకినాడ ఏఎస్పీ, ఎస్డీపివో. మనీష్ దేవరాజ్ పాటిల్,ఏఆర్. డిఎస్పీ శ్రీ హరి, ట్రైనీ డీఎస్పీ కుమారి, సర్పవరం సిఐ పెద్దిరాజు, మహిళా పీఎస్ సీఐ. రామచంద్ర రావు, ట్రాఫిక్




సిఐ.డి. రామారావు,ఏఆర్ ఆర్ఐ నరసింహ మూర్తి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కాకినాడ,ఐసీడీఎస్



సిబ్బంది, శ్యాం ఇన్స్టిట్యూట్ విద్యార్థినులు, పట్టణ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జన ఔషధీలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మార్చి 7:- పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే జన ఔషధ (జనరిక్) మందుల దుకాణాలలో విక్రయించే మందులు ఎంతగానో ఉప పడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జన ఔషధ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జనరిక్ ప్రయోజనాలను హాజరైన రోగులకు, నర్సింగ్ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జన ఔషధ మందుల దుకాణాలలో ఉన్న మందులు తక్కువ ఖర్చుతోనే లభిస్తాయన్నారు. కేంద్రం ఆరోగ్య రంగంలో ఖర్చు తగ్గించడం కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిందని దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ దుకాణం ఏర్పాటుకు కేంద్రం ఐదు లక్షలు ఇస్తుందని ఎస్సీ, ఎస్టీలకు అయితే మరో రెండు లక్షల అదనంగా ఇస్తుందని ఎంపీ చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న జనరిక్ మందుల దుకాణం మరింత విస్తరించాలని ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణం ఏర్పాటు నిమిత్తం తన ఎంపీ ల్యాండ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఆసుపత్రిలోని, ప్రైవేట్ వైద్యులు జనరిక్ మందులను రోగులకు రాయాలని సూచించారు. అప్పుడే జనరిక్ మందులు వినియోగం పెరుగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ మందుల మాదిరిగానే జనరిక్ మందులు ఒకే రసాయన పదార్థాలు, మోతాదు, రూపం, ఫలితాలు ఒకేలా పనిచేస్తాయని పద్మశ్రీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారిలు జనరిక్ ఔషధ మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎంపీఆర్ విఠల్, శ్రీనివాసన్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్ సంధ్యారాణి, సిఎస్ఆర్ఎంఓ ఎన్ రాజకుమారి, ఏఆర్ఎంఓ



యండమూరి లావణ్య, జనరిక్ దుకాణ నిర్వాహకుడు నాగిరెడ్డి సూరిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనరిక్ మందుల వినియోగాన్ని సూచించే బ్రోచర్లను ఆవిష్కరించారు.

# అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వర్ధిల్లాలి

**- ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి)**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అల్లూరి సీతారామరాజు జిల్లా):అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, వై .రామవరం మండలం, కోట గ్రామం లో ప్రగతి శీల మహిళా సంఘం(పిఓడబ్ల్యూ)( స్త్రీ విముక్తి) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభకు అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్ల మార్క్స సిద్ధాంత వెలుగులో కార్మిక పోరాటాల నేపథ్యంలో నాడు అనేకమంది మహిళలు పోరాట ఫలితంగా హక్కులు వచ్చి, శ్రామిక మహిళా దినోత్సవం ఏర్పడిందని తెలిపారు. అనేకమంది త్యాగా లు, పోరాటాల ఫలితంగా మహిళలు సాధించుకున్న హక్కులను దేశంలో నేడు పాలకవర్గాలు కాలరాస్తున్నాయని ఆయన విమర్శించారు. పి.ఓ.డబ్ల్యూ (స్త్రీ విముక్తి) ఉమ్మడి జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత మాట్లాడుతూ మనువాద బీజేపీ ఫాసిస్ట్ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయడం వలన మహిళలపై రోజు రోజుకు హత్యలు, అత్యాచారాలు, అకృత్యాలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోయారు.




రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో, షాపింగ్ మాల్స్ లలో, ఇటుకల తయారీ బట్టీలలో, భవన నిర్మాణం తదితర అనేక రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కరువైనదని ఆమె పేర్కొన్నారు. కనీసం పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించకుండా వారి హక్కులను అమలు చేయకుండా వారి శ్రమను యాజమాన్యాలు దోచుకుంటుంటే కనీసం సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకుండా గాలికి వదిలేసి, నేడు ప్రభుత్వం సంపన్న మహిళలతో ఆర్భాటంగా మహిళా దినోత్సవ కార్యక్రమాలు జరుపుతున్నారని విమర్శించారు. ఆడపిల్లలను తమ తల్లిదండ్రులు ఉన్నత విద్యను, ఆత్మవిశ్వాసాన్ని, అందించాలని ఆమె తెలిపారు. మహిళల నిర్ణయాధికార స్వేచ్ఛకై , పితృస్వామ్యాన్ని స్థీకరిస్తున్న మనువాద, కార్పొరేట్ , ఫ్యాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పోరాటం ద్వారానే శ్రామిక మహిళలు తమ హక్కులను కాపాడుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఏజెన్సీ డివిజన్ కార్యదర్శి దేశెట్టి సురేష్ ప్రగతి శిల మహిళా సంఘం స్త్రీవిముక్తి ( పిఓ డబ్ల్యూ), రంపచోడవరం నాయకురాలు పాము దేవి మరియు (పిఓడబ్ల్యూ), నాయకులు చింతపల్లి రత్నం, మేలి సావిత్రి, మూరం లక్ష్మి, చింతపల్లి లక్ష్మి, కుంజం జ్యోతి, తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాకినాడ బార్ అసోసియేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవలు ఘనంగా జరిగాయి






కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 7:కాకినాడ బార్ అసోసియేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని న్యాయమూర్తులు, మహిళ న్యాయవాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. న్యాయవ్యవస్థలో మహిళా న్యాయవాదుల అంతా ముందంజలో ఉండాలని పలువురు జడ్జిలు పిలుపునిచ్చారు. జడ్జిలు పీ.కమలాదేవి, కే శ్రీదేవి, నికిత ఆర్ ఓరా, ఎం హరి నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని మరింత ప్రోత్సాహాన్ని ఇస్తే మరిన్ని విజయాలు తధ్యమని పలువురు జడ్జిలు పేర్కొన్నారు.. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదుల సమక్షంలో జిల్లా జడ్జిలు కేకును కట్ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక పోటీల్లో విజయం సాధించిన మహిళా న్యాయవాదులకు బహుమతులను అందజేశారు. న్యాయవాదులు అంతా కలిసి జడ్జిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నరహరిశెట్టి రవికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్క శ్రీనివాసరావు, లేడీ రిప్రజెంటివ్ జి.సునీత, సరోజిని, ఉమా గౌరీ, బిందు శ్రీ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..

## పాలకేంద్రంలో ఆహార తనిఖీలు...







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 7 :-స్థానిక అచ్యుతపురం రైల్వే గేట్ సమీపంలో వినాయక ఆలయం వద్ద ఉన్న శ్రీ సాయి శ్రీనివాస్ మిల్క్ షాపులో ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి సుబ్బారావు తమ సిబ్బందితో పాలు.. పెరుగు నిల్వలు తనిఖీ చేశారు. పాలు నిల్వ ఉంచడానికి..స్ప్రే డ్రైయ్ మిల్క్ పౌడర్..బెంజోయాక్ యాసిడ్ వినియోగిస్తున్నట్లుగా గుర్తించారు. పాలు.. పెరుగు..మరియు కెమికల్స్ స్వాధీనం చేసుకొని.. షాపు యజమాని పైన కేసు నమోదు చేశారు.

# టి.డి.ఆర్. బాండ్ల కుంభకోణంపై విచారణ చేపట్టాలి

### - శాసనసభలో ప్రశ్నించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి7:-గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కాకినాడ నియోజకవర్గం నందు ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి వందలు కోట్ల రూపాయలు దోచుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని శాసనసభలో శుక్రవారం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేయించుకొని వందల కోట్ల రూపాయలను దోచుకున్నాడని, సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ స్థలం రెండు ఎకరాలపై టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేసి మరల వాటి విలువను భారీగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని, అదే విధంగా ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ప్రైవేటు భూమిపై టిడిఆర్ బాండ్లు మంజూరు చేసి సుమారు 500 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నాడని, రిజిస్ట్రార్ సస్పెండ్ చేయడం, కమిషనర్ను బదిలీ చేయడం తప్ప మంజూరు చేసిన టిడిఆర్ బాండ్లను రద్దు చేయడం గాని, చంద్రశేఖర్ రెడ్డి పై గాని ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగలేదని, ఇప్పటికైనా టి.డి.ఆర్. బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి మంజూరు చేసిన బాండ్లను రికవరీ చేసి ప్రజాధనాన్ని దోచుకున్న ద్వారంపూడి పై చర్యలు చేపట్టాలని ప్రశ్నించారు. మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పి. నారాయణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అనేక చోట్ల టీడీఆర్ బాండ్లు పేరుతో కాకినాడ, తణుకు, నెల్లూరు విశాఖపట్నం తదితర ప్రాంతాలలో వైసిపి మాజీ ఎమ్మెల్యేలు వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిపై విజిలెన్స్ మరియు సిఐడి విచారణ చేపట్టడం జరుగుతుందని త్వరలోనే టిడిఆర్ బాండ్ల కుంభకోణానికి పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:07 చిలకలూరిపేట:మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ చెప్పారు. అంతర్గాతీయ మహిళా దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాలులో ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకోవడమే గాక కొంత సామాజిక సేవా దృక్పదం కూడా కలిగిఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమాజసేవలో ఉన్న డాక్టర్లు కందిమల్ల జయమ్మ లావు అరుణ , మధులత లతో ప్రముఖ సేవా సంస్థ అసిస్ట్ అసోసియేట్ డైరెక్టర్ జాస్తి విష్ణు లను సన్మానించారు. 100 మంది మహిళా పారిశుధ్య సిబ్బందికి కొత్త చీరలను డాక్టర్ గట్టు రంగారావు సహకారంతో అందజేశారు. దీంతో పాటు దివ్యాంగురాలైన మహిళకు జాష్టి ప్రమీల సహకారంతో వీల్ చైర్ అందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రటరీ నార్నే జయలక్ష్మి , క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ ,క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.







# ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మార్చి, 7..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణం ముచ్చిమల్లి లో ఉన్న మోడరన్ ఏబీసీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక లయన్స్ క్లబ్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను అందజేయడానికి మోడరన్ విద్యాసంస్థలు నిత్యం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం డివైఈవో రామలక్ష్మణ మూర్తి మాట్లాడుతూ... గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి విశేషమైన కృషి చేసిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శం అన్నారు. తర్వాత ఎంఈఓ కె. వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ.... స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో సంస్థను నడిపిస్తున్న ఘనత జి.వి.రావుకే చెల్లిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే అంశాలను సీఐ వెంకటనారాయణ,అడిషనల్ ఎస్సై భుజంగరావు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...చిన్ననాటినుండి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా



విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు నిర్వహించిన కాన్ఒకేషన్ కార్యక్రమం హైలైట్ గా నిలిచించి. ఈ సందర్భంగా ఏబిసి ప్రైమరీ అకాడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించడమే కాక, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు భరోసాగా నిలుస్తూ,వారి ఉన్నతికి తోడ్పడేలా అకాడమిక్ ప్రణాళికతో ప్రతి విద్యా సంవత్సరం ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యా సంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ....మోడరన్ సుదీర్ఘ విద్యాప్రస్థానంలో లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా తీర్చిదిద్దడం గొప్ప ఆత్మసంతృప్తి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడంలో మోడరన్ తనదైన ముద్రను కలిగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిసి ప్రైమరీ స్టాప్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ప్లీనరీ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలి

### - సయ్యద్ జిలాని"

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ కరప మండలంలోని పెనుగుదురు గ్రామం నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 7:-వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలోకాకినాడ శాసనసభ్యులు శ్రీ పంతం నానాజీ ఆధ్వర్యంలో కరప జనసేన పార్టీ మండల అధ్యక్షులు బండారు మురళి సభ అధ్యక్షులుగా వహించి , ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా కాకినాడ జనసేన పార్టీ సమన్వయకర్తగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ సయ్యద్ జిలాని అలాగే కాకినాడ సమన్వయకర్త మరియు గాజువాక కార్పొరేటర్ శ్రీ గోవింద రెడ్డి.పిఠాపురం జనసేన సభ పోస్టర్ ఆవిష్కరణ చేసిన శ్రీ సయ్యద్ జిలాని మరియు గోవిందరెడ్డిసయ్యద్ జిలాని గారు మాట్లాడుతూ..రాజకీయ దురంధరుడు,సేవా తత్పరుడు,ప్రజల మనిషి అయినటువంటి జనసేన పార్టీ అధినేత జనాబ్ శ్రీ పవన్ కళ్యాణ్ కు ముందుగా ధన్యవాదాలు, నమస్కారం,అస్సలామ్ మలేకుం తెలియ జేసి , జన సేన పార్టీ తరఫున అనేక పదవుల్లో అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, డైనమిక్ లీడర్,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి,ముందుగా కృతజ్ఞతలు తెలియజేసిన సయ్యద్ జిలాని, అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో తన కంటూ ఒక ప్రత్యేకస్థానం ఏర్పాటు చేసుకొని,ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలతో పాటు రాష్ట్ర ప్రజా సమస్యలపై పోరాడ పవన్ కళ్యాణ్ కు,పవర్ ముఖ్యం కాదు, ప్రశ్నించడమే ముఖ్యమన్న పవన్ కళ్యాణ్ , స్థాపించిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని, ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని,పేరుపేరు నావిజ్ఞప్తి చేశారు. అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదుకోని,అభివృద్ధిలోకి తీసుకురావాలని,గత 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దిచటానికి,తెలుగుదేశం,బిజెపి లతో పొత్తు కలిసిన జనసేన పార్టీ, ఆంధ్రప్రదేశ్ లో జన సేన తరపున తక్కువ స్థానాల్లో పోటీ చేసిన,175 నియోజకవర్గాల్లో కూటమి ప్రభుత్వానికిజనసేన నాయకులు, కార్యకర్తలు,జనసైనికులు,వీర



మహిళలు అందరూ కలిసి పగలనకా,రాత్రనక కష్టపడి కూటమి ప్రభుత్వం అధికారంలో రావడానికి కృషి చేసినప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల విషయంలో ఎప్పటికప్పుడు జనసైనికులు గమనిస్తూ ఉండాలన్నారు. ఏ రాజకీయ పార్టీ వారైనా,ఏ సామాజికవర్గమైన,ప్రజలకు అందించేపథకాల పంపిణీ విషయంలో, జనసేన పార్టీ తరపునఅభ్యంతరాలు చెప్పలేదని గర్వంగా చెబుతున్నామన్నారు.ఏ రాజకీయ పార్టీ జెండాలైనా,ఏ నాయకుడు ఫోటోలు ఉండే ఫ్లెక్సీలు అయిన ఏర్పాటు చేసుకుంటే, వాటిని గత జగన్ ప్రభుత్వం లాగా,తగలబెట్టడం,చించి వేయడం, జనసేన పార్టీ వారు చేయలేదని తెలియజేశారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నాయకులు, సినిమాల్లో నటించిన నాయకులు,ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా, వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులపై, దుర్భాషలాడటం, వినలేని భాషలో విమర్శించడంమంచి సంప్రదాయం కాదన్నారు. గత 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో,నరసరావుపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా, తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన,శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు,నరసరావుపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా, తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గెలుపులో జనసేన పాత్ర కీలకంగా పని చేసిందని, గర్వంగా చెబుతున్నామన్నారు. అలాగే ఇటీవల ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల ఎం ఎల్ సి కూటమి అభ్యర్థిగా, తెలుగుదేశం పార్టీ తరఫున ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపులో ఘన విజయం సాధించడంలో, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు,వీర మహిళల కృషి ఉందని గర్వంగా చెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద రెడ్డి గారు ( గాజువాక కార్పొరేటర్ వైజాగ్ ) , బండారు మురళి ( కరప జనసేన పార్టీ మండల అధ్యక్షులు ) , గంట నాని బాబు ( పెనుగుదురు జనసేన పార్టీ ప్రెసిడెంట్ ) రెడ్డిపల్లి నారాయణరావు ( సొసైటీ అధ్యక్షులు ) , తుమ్మలపల్లి మాచారావు ( మాజీ ఎంపీటీసీ ) , తుమ్మలపల్లి గోవిందరాజులు ( నీటి సంఘం అధ్యక్షులు ) , తుమ్మల సత్యనారాయణ ( మాజీ సర్పంచ్ ) , రెడ్డిపల్లి భాస్కర్ ( జనసేన పార్టీ సీనియర్ నాయకులు ) , జోకా అప్పలరాజు ( నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపూడి ) , పుణ్యమంతుల సింహాద్రమ్మ ( అన్నవరం ఎంపీటీసీ గొర్రెపూడి ) , షేక్ అద్రుప్ ( నరసరావుపేట ) తెడ్ల వెంకటేశ్వర్లు , అప్పిశెట్టి లక్ష్మీనారాయణ , మదిలే ఖాజా , కాకినాడ రూరల్ జన సేన నాయకులు, జన సేన కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నేటి నుండి పీ-4 సర్వే...

- పంటలకు అక్రమంగా నీరు వినియోగిస్తే చర్యలు
- పరిశ్రమలను ఇబ్బంది పెట్టడం తగదు
- కాకినాడ బీచ్ అభివృద్ధికి చర్యలు
- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 7: -ఈ నెల 8వ తేదీ నుండి 18 వరకు పీ-4 పేరుతో ప్రభుత్వం సర్వే చేపట్టనుందని దీనికి ఆయా కుటుంబాలు స్వచ్ఛందంగా తమ వివరాలను వెల్లడించాలని ఈ సర్వే వల్ల వారికి అందుతున్న పథకాలు ఆగవని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అభయమిచ్చారు. ఈ సర్వేలో ప్రభుత్వ సిబ్బంది అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారం అందించాలని కోరారు. అలాగే తాళ్లరేవు, జగ్గంపేట, పిఠాపురం మండలాల్లో ఉన్న కాలువల్లో ఉన్న నీటిని మోటారుల ద్వారా అక్రమంగా వినియోగిస్తున్నందువల్ల శివారు భూములకు నీరు అందడం లేదని అందువల్ల అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో కలెక్టర్ షాన్ మోహన్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పీ-4 సర్వేను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సర్వేకు సిబ్బంది ఇంటింటికి వెళ్లి వారి నుంచి సమాచారం సేకరించి ఇంకా ఆయా కుటుంబాలకు ఏ అవసరమో ఉన్న వాటిని తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సహకరించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. అలాగే ల్యాండ్ కన్వెన్షన్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు 21 రోజులపాటు సమయం కోసం వేచి చూడాలని అలా కాకుండా వారు ఆయా అధికారులను ఇబ్బందులు పాలు చేస్తున్నారని అందువల్ల అవినీతి జరిగే ఆస్కారం ఉందని చెప్పారు. దీనికి సంబంధించి అవినీతికి పాల్పడిన ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు. కాకినాడలో ఉన్న పరిశ్రమల యజమానులను లారీ అసోసియేషన్ మధ్య నెలకొన్న వివాదం గురించి ఆయన స్పందించారు. కంపెనీలు వారికి ఇష్టానుసారంగా స్వేచ్ఛగా రవాణాను ఆయా లారీల ద్వారా చేసుకోవచ్చన్నారు. అధిక ధరలకు లారీలను వినియోగించినా కంపెనీలను ఇబ్బంది పెట్టినా వారిపై చర్యలు తప్పమన్నారు. కాకినాడ నుంచి మరే ఏ ప్రాంతానికి అయినా మరో ప్రాంతం నుండి కాకినాడకు వచ్చిన లారీలను రవాణా విషయంలో అడ్డుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాకినాడ బీచ్ను 3.5కోట్లతో మరింత అభివృద్ధి చేస్తున్నామని ఎటువంటి చెత్త ఆ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. చెత్త వేయడం కోసం ప్రత్యేకమైన చెత్త బుట్టలు ఏర్పాటు చేశామని అలా కాకుండా అక్కడ చెత్త వేస్తే 500 రూపాయలు జరిమానా విధిస్తామని చెప్పారు. జిల్లాలో ఎటువంటి అక్రమాలు జరిగినా తన వాట్సాప్ నెంబర్ 79933 32244కి లోకేషన్ ద్వారా తెలియజేయాలని కలెక్టర్ షాన్ మోహన్ ప్రజలను కోరారు.

# మద్యాని కి బానిసై కుటుంబ సభ్యులపై దాడి చేసిన కుమారుడు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:07 చిలకలూరిపేట:మద్యం తాగుతూ జల్సాగా తిరిగేదానికి అలవాటు పడిన యువకుడు అడిగిన డబ్బులు ఇవ్వలేదని కుటుంబ సభ్యులపై చాకుతో దాడిచేసి హత్యాయత్నం చేసిన సంఘటన గురువారం రాత్రి చిలకలూరిపేట పట్టణంలో చోటు చేసుకుంది. అర్బన్ సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గనిపిశెట్టి కృష్ణారావు, వెంకాయమ్మ దంపతులు పట్టణంలోని రజకకాలనీలో నివాసం ఉంటున్నారు. కుమారుడు మణికుమార్ కు 29 సంవత్సరాలు. గతంలో కాళ్లు దెబ్బతిన్నప్పుడు వికలాంగ పింఛన్ పెట్టుకున్నాడు. ప్రస్తుతం బాగున్నా అతనికి వికలాంగ పింఛన్ వస్తుంది. తండ్రిని బెదిరించి నగదు తీసుకుని జల్సాగా తిరగడం అలవాటు చేసుకున్న మణికుమార్ రోజుల తరబడి ఇంటికి కూడా రాడు. ఇటీవల వికలాంగ పింఛన్ కోసం వచ్చిన మణికుమార్ సోదరి ఇంటి వద్ద ఉంటూ రూ.30వేలు డబ్బులు ఇవ్వాలంటూ తండ్రిని బెదిరిస్తున్నాడు. ఈ క్రమంలో తండ్రి కృష్ణారావు తన స్నేహితుడైన భాస్కర్ సెంటర్ లోని టింబర్ డిపో యజమాని హరీష్ వద్దకు డబ్బులు అడిగేందుకు వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న మణికుమార్ అక్కడకు చేరుకుని రూ.30వేలు ఇవ్వాలంటూ తండ్రిని ఒత్తిడి చేశాడు. గొడవ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కూడా అక్కడకు వచ్చారు. ఒక్కసారిగా అవేశంగా మణికుమార్ ముందస్తు ప్రణాళిక ప్రకారం జేబులో ఉన్న పదునైన చాకు తీసి తండ్రి కృష్ణారావు, సోదరి నాగలక్ష్మి, పిన్ని రాజేశ్వరి, సర్ది చెబుతున్న టింబర్డిపో యజమాని హరీష్ ల పై దాడి చేశాడు. అడ్డుకోబోయిన చుట్టుపక్కలవారిని సైతం బెదిరించాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన నలుగురిని చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న అర్బన్ సీఐ రమేష్ ,ఎస్సై చెన్నకేశవులు ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను విచారించారు. వారిలో కృష్ణారావు, నాగలక్ష్మిలను మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్ కు పంపించారు. కేసు నమోదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

- కృషితో ప్రయత్నిస్తే విజయం మీ సొంతం
- సుస్మితా రామనాథన్, ఐపిఎస్...
- ఉన్నత లక్ష్యాల సాధనకై గొప్ప ప్రయత్నం అవసరమని పిలుపునిచ్చిన ఐపీఎస్..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 7 ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ రాజకీయ , రక్షణ ,శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక రంగాల తో పాటు అన్ని రంగాలలో స్త్రీలు తమదైన ప్రత్యేకత చాటుతూ రాణిస్తున్నారని అన్నారు. విద్యారంగంలో అధ్యాపకులుగా ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రైనీ ఏఎస్పీ సుస్మితా రామనాథన్, ఐపీఎస్ మాట్లాడుతూ మనదేశంలో స్త్రీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పుడే సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. అందుకు కావలసిన కృషి అవసరమని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఐడిఏ కాకినాడ సెక్రెటరీ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ సుస్మితా రామనాథన్ ఐపిఎస్ ప్రతి ఒక్కరికి మార్గదర్శి కావాలని, లక్ష్యం కోసం కలగనాలని, ప్రయత్నంచేసి సాధించాలని అన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ స్త్రీలు గౌరవించబడే చోట ఆనందం ఉంటుందని, అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న సహన మూర్తి స్త్రీ అని మహిళలను కొనియాడారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు ముఖ్యఅతిథి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించి, మహిళా అధ్యాపకులకు, అధ్యాపకేతర




బృందానికి, విద్యార్థులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిఏ మహిళా విభాగ కన్వీనర్ డాక్టర్ దీప,డాక్టర్ హరిణి, డాక్టర్ జాహ్నవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి మూర్తి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంటు పట్టాల పంపిణీ, టిడ్కో ఇళ్ల కేటాయింపులో చేసిన అవినీతే వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేసింది

- మాజీమంత్రి ప్రత్తిపాటి.


చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి: 07- చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన వైసీపీమంత్రి అవినీతిపై సొంత పార్టీ వారే కోర్టులను ఆశ్రయించారు : ప్రత్తిపాటి. - సెంటు పట్టాలు.. ఇళ్ల కేటాయింపు సహా అన్నిమార్గాల్లో అవినీతికి పాల్పడిన చరిత్ర సదరు మంత్రిది : పుల్లారావు- టీడీపీప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి పేదలకు ఇళ్లు కేటాయిస్తే.. వైసీపీప్రభుత్వం వాటిపై కూడా డబ్బులు వసూలుచేసింది : పుల్లారావు.- రాష్ట్రంలోని టిడ్కో ఇళ్ల సముదాయంలో మౌలికవసతులు కల్పించి, తక్షణమే పేదలు నివాసముండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : పుల్లారావు." పేదలందరికీ ఇళ్లు, సెంటు పట్టాల పంపిణీతో నివాసయోగ్యానికి వీలుకాని భూముల్ని, కొండలు..గుట్టలు... వాగులు.. కుంటల పక్కన 33లక్షల ఇళ్లపట్టాల పంపిణీ ముసుగులో వైసీపీ ప్రభుత్వం రూ.7,800కోట్లకు పైగా అవినీతికి పాల్పడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం చేసే సదుద్దేశానికి విరుద్ధంగా జగన్ సర్కార్ వ్యవహరించిందని, కేంద్రప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ నిధులకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా మొక్కుబడిగా ఇళ్ల నిర్మాణం పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజల్ని వంచించిందని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం.. సెంటు పట్టాల పంపిణీ అంశంపై శు క్రవారం ఆయన సభలో మాట్లాడారు. చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రిపై సొంతపార్టీ వారే కోర్టుకు వెళ్లారు...పేదల ఉసురు తగిలే వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది..పనికిరాని భూముల్ని పేదలకు ఇళ్ల పట్టాలుగా ఇవ్వడమేగాక, భూమిచదును పేరుతో వేలకోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర వైసీపీప్రభుత్వానిదేనని పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లనిర్మాణంపై దృష్టిసారించిందన్నారు. ఆ క్రమంలో రూ.643కోట్లు ఖర్చుచేసి, దాదాపు లక్షా14వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వ హయాంలో 95శాతం వరకు పూర్తైన టిడ్కోఇళ్ల నిర్మాణాన్ని కూడా వైసీపీప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. మిగిలిన 5 శాతం పనులు కూడా చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా 3.12లక్షల పేద కుటుంబాలను రోడ్లపాలు చేసిందన్నారు. పేదల ఉసురు తగిలే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందనేది కాదనలేని వాస్తవమని పుల్లారావు స్పష్టంచేశారు. వైసీపీప్రభుత్వంలో చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహిచింన అవినీతి మంత్రిపై సొంతపార్టీవారే కోర్టును ఆశ్రయించారని, ఇళ్ల కేటాయింపు సహా, అన్నిరకాలుగా అన్నిమార్గాల్లో అవినీతికి పాల్పడిన చరిత్ర సదరు మంత్రిదని పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగనంత అవినీతి గత ప్రభుత్వంలో తన నియోజకవర్గంలోనే జరగడం బాధాకరమని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి పేదలకు ఇళ్లు కేటాయిస్తే.. వైసీపీప్రభుత్వం వాటిపై కూడా డబ్బులు వసూలుచేసింది.. టీడీపీప్రభుత్వంలో ఇళ్లకేటాయింపులో ఎక్కడా రాజకీయ జోక్యానికి తావులేకుండా, వేలెత్తి చూపడానికి వీల్లేకుండా ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి పేదలకు ఇళ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆ విధంగా కేటాయించిన ఇళ్ల నంబర్లను కూడా మార్చేసి మరీ వైసీపీప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.50వేల నుంచి లక్ష వరకు వసూలు చేసిందని పుల్లారావు తెలిపారు. ఈ సమస్యలపై కూటమిప్రభుత్వం వెంటనే దృష్టి సారించి పేదలకు అన్యాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీమంత్రి సభ సాక్షిగా డిమాండ్ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో మొత్తం 5,520 కి గాను, 4,512 టిడ్కో ఇళ్లు పూర్తయ్యాయని, వాటిని ఆనాడు మంత్రి నారాయణ స్వయంగా పరిశీలించడం కూడా జరిగిందన్నారు.నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లను తక్షణమే నివాసముండటానికి ఇష్టపడే పేదవారికి కేటాయించాలి... ప్రస్తుతం రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లలో నివసించడానికి ఎవరైతే ఇష్టపడతారో వారికి వెంటనే



కేటాయించినట్టైతే, అన్ని ఇళ్లలో దీపాలు వెలుగుతాయన్నారు. నిరుపయోగంగా ఉంచేబదులు తక్షణం ఇళ్లలోకి పేదలు చేరే మార్గంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. టిడ్కో గృహ సముదాయంలో దుకాణాల నిర్మాణం.. పార్కుల ఏర్పాటు వంటివి త్వరితగతిన పూర్తిచేసి పేదలు గృహ ప్రవేశం చేసేలా చేస్తే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని పుల్లారావు సూచించారు. అద్దెలకు ఉంటూ ఇబ్బంది పడే పేదలు టిడ్కో ఇళ్లలో నివాసం ఉండటానికి ఆసక్తిగానే ఉన్నారని ఆయన చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో ఈ దిశగా ఆలోచన చేసి టిడ్కో ఇళ్లలో నివాసం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలా ఉండే వారికి సంవత్సరం తర్వాత ఇళ్లపై పూర్తి హక్కులు కల్పిస్తే బాగుంటుందని పుల్లారావు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు కూడా అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి మారటోరియం ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు కొంత వెసులుబాటు ఇచ్చినట్టవుతుందన్నారు. ఇలా చేస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే కూటమిప్రభుత్వ లక్ష్యం, చంద్రబాబు కల సాకారమవుతాయని మాజీమంత్రి సూచించారు.

# ప్రభుత్వ అధికారులు ఎంతటి వారైనా చట్టం పరిధిలోనే...!

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):పబ్లిక్ రికార్డ్స్ చట్టం -1993లోని చట్టం 69 ప్రకారం ప్రభుత్వ అధికారులు ఎవరైనా సరే చట్టానికి లోబడి విధి నిర్వహణ చేయాలని విధి విధానాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి ఎవరైనా సరే సెక్షన్ 7 క్రింద తన కస్టడీలో ఉన్న పబ్లిక్ రికార్డులను అనధికారికంగా తొలగించడం, నాశనం చేయడం మొదలైన సందర్భాలలో రికార్డుల అధికారి తగిన చర్య తీసుకోవాలని,సంభందించిన సెక్షన్ (1)ప్రకారం తన అధీనంలో ఉన్న ఏవైనా పబ్లిక్ రికార్డులను అనధికారికంగా తొలగించడం, నాశనం చేయడం, వికృతీకరించడం లేదా మార్చడం వంటి విషయాలు జరిగిన సందర్భంలో, అటువంటి పబ్లిక్ రికార్డులను తిరిగి పొందడానికి లేదా పునరుద్ధరించడానికి వెంటనే తగిన చర్య తీసుకోవాలని చట్టంలో ఉందని, తన అధీనంలో ఉన్న ఏవైనా ప్రజా రికార్డులను అనధికారికంగా తొలగించడం, నాశనం చేయడం, వికృతీకరించడం లేదా మార్చడం గురించి మరియు అతను లేదా ఆమె ప్రారంభించిన చర్య గురించి ఏదైనా సమాచారంపై ఎటువంటి ఆలస్యం లేకుండా రికార్డ్స్ అధికారి డైరెక్టర్ జనరల్‌కు లేదా సందర్భాన్ని బట్టి ఆర్కైవ్స్ అధిపతికి వ్రాతపూర్వకంగా నివేదికను సమర్పించాలని సంబందించిన చట్టంలో పేర్కొనడం జరిగిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డైరెక్టర్ జనరల్ లేదా సందర్భాన్ని బట్టి ఆర్కైవ్స్ అధిపతి ఇచ్చిన ఆదేశాలకు లోబడి అతను అవసరమని భావించిన విధంగా చర్య తీసుకోవాలని చట్టంలో పేర్కొనడం జరిగిందని ప్రభుత్వ రికార్డులను పునరుద్ధరించడానికి లేదా పునరుద్ధరించడానికి రికార్డుల అధికారి ఏ ప్రభుత్వ అధికారి లేదా మరే ఇతర వ్యక్తి నుండి సహాయం కోరవచ్చని, మరియు అలాంటి అధికారి లేదా వ్యక్తి రికార్డుల అధికారికి అన్ని సహాయం అందించాలని, ప్రజా రికార్డులను నాశనం చేయడం లేదా పారవేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, ప్రస్తుతానికి అమలులో ఉన్న, ఏదైనా చట్టంలో ఇతరత్రా అందించబడిన విధంగా తప్ప, నిర్దేశించబడిన విధంగా మరియు షరతులకు లోబడి తప్ప ఏ ప్రజా రికార్డును నాశనం చేయకూడదు లేదా పారవేయకూడదని పేర్కొన్నారు. 1892 సంవత్సరానికి ముందు సృష్టించబడిన ఏ రికార్డును కూడా నాశనం చేయకూడదని పేర్కొంటూ డైరెక్టర్ జనరల్ లేదా సందర్భాన్ని బట్టి, ఆర్కైవ్స్ అధిపతి అభిప్రాయం ప్రకారం, అది చాలా వికృతంగా ఉంటే లేదా ఎటువంటి ఆర్కైవల్ ఉపయోగం



కోసం ఉపయోగించలేని స్థితిలో ఉంటే తప్ప తప్పును పరిగణలోకి తీసుకోబొమని వెల్లడించారు. ఉల్లంఘనలకు శిక్ష.- సెక్షన్ 4 లేదా సెక్షన్ 8 లోని నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా పది వేల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయని చట్ట ప్రకారం చర్యలు గైకోన బడతాయని తెలిపారు.

# బిసి మహిళ హాస్టల్లో మహిళా దినోత్సవ కార్యక్రమం..

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:07 చిలకలూరిపేట పట్టణానికి చెందిన జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శుక్ర వారం పట్టణంలోని కృష్ణమహాల్ సెంటర్ లో వున్న బిసి మహిళల హాస్టల్లో మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాలలో మహిళలు ముందువరుసలో ఉన్నారన్నారు. మహిళలు ఆత్మ న్యూనత విడనాడి సమాజంలో గౌరవం, గుర్తింపు పొందాలన్నారు. గొప్ప ,ఆదర్శవంతమైన మహిళల జీవిత చరిత్ర చదివి వారి నుండి స్ఫూర్తి పొందాలన్నారు. ఇందులో భాగంగా హాస్టల్ వార్డెన్ దుర్గాదేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు షేక్ బాజీ, వడ్లనా చంద్రం, జర్రిపోతుల బుల్లిబాబు, ధూళిపాళ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# డిజె సౌండ్స్ పెడితే జైలుకే...

**- ఎస్ ఐ వీరశేఖర్**




తిరుమలగిరి (సాగర్)మార్చి 7( నిజం న్యూస్)వివాహ మరియు ఇతర వేడుకలలో డి జె సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును మరియు డీజే లను సీజ్ చేయబడునుఇంటర్మీడియట్, %ూాజ% మరియు ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో మరియు ఇతర వేడుకలలో డిజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డిజె సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డి జె ల యజమానులపై మరియు వేడుకల కోసం డి జె సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డి జెలని సీజ్ చేసి, వారిని జైలు కి పంపబడును. కావున డి జె సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డి జె సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని తిరుమలగిరి సాగర్ పోలీస్ వారి హెచ్చరిక. జారీ చేసారు.

# కిరాణా షాపులో చోరీ..



**- 8 కాటన్ల సిగరెట్లను ఎత్తుకెళ్లిన దుండగులు**

చౌటుప్పల్ మార్చి 7 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో దొంగలు షాపు షట్టర్ పగలకొట్టి చోరీ చేసిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి,సర్వీస్ రోడ్డుకు అనుకొని ఉన్న ఊర కృష్ణమూర్తికి చెందిన బాలాజీ కిరణ షాప్ లో గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు కిరాణా షాప్ శెట్టర్ ను పగలగొట్టి అందులో ఉన్న 8సిగరెట్ క్యాటన్లను ఎత్తుకెళ్లారు. కిరాణా షాపుయజమాని వూర కృష్ణమూర్తి స్థానిక చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.ఈ సందర్భంగా సిఐ జి.మన్మధ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క షాపులో యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం

**- దేప శ్యాంసుందర్ ముదిరాజ్**



చౌటుప్పల్,మార్చి 7 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపుర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ హెూంమంత్రి వర్యులు,అందరి అభిమాన నాయకుడు స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 25 వ వర్ధంతి సందర్భంగా శు క్రవారం మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.రాష్ట్ర హెూం మంత్రిగా,వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా,పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు.ఈరోజు కి అయన చేసిన అభివృద్ధి పనులు దర్శన మిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నెళ్ళికంటి శంకరయ్య, సత్యబోయిన మల్లేష్,గుండ్ల లింగస్వామి,బుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# టియు జేఏసీ జిల్లా కార్యదర్శిగా గట్టు సుధాకర్ నియామకం



చౌటుప్ప,మార్చి 7 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన గట్టు సుధాకర్ ను టియు జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం వలిగొండ మండల కేంద్రంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో టియు జెఏసి నాయకులు పిట్టల విజయలక్ష్మి,కొత్త రామచందర్,రమేష్, లింగయ్య,కానుకుంట్ల పుష్ప,కోయగూర బాబు, యాదయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద ఎక్కడ...







**- వలసపాకల పంచాయతీలో.... నిర్లక్ష్య వైఖరి**
**- చెత్త నుండి సంపద వచ్చే నిధులు దుర్వినియోగం ...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 7 :-చెత్త నుండి సంపద ఇది దేశవ్యాప్తంగా గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత నాణ్యత కొరకు ఏర్పాటు చేసిన వ్యవస్థ అయితే దీన్ని అమలు చేయడంలో అనేక గ్రామాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కాకినాడ రూరల్ మండలంలో దాదాపు 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే వీటిలో కొన్ని పంచాయితీలకు ఎన్నికలు జరగకుండా కేవలం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన జరుగుతుంది. దీన్ని అదునుగా చేసుకుని ఆయా గ్రామాల్లో చేయవలసిన అనేక కార్యక్రమాలను ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలం వలసపాకల గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం చూస్తే ఈ గ్రామంలో అసలు చెత్త నుండి సంపద కేంద్రం అమలు జరుగుతుందా అనే అనుమానం కలుగుతుంది. కేవలం తూతూ మంత్రంగాఅన్నట్లుగా మాత్రమే ఉంచి అక్కడ ఏమాత్రం నిర్వాహణ చేయకుండా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామంలో పలువురు ఆరోపిస్తున్నారు. తడి చెత్త పొడి చెత్త విడివిడిగా తీసుకుని ఈ కేంద్రానికి తీసుకువచ్చి ఇక్కడ ప్లాస్టిక్ తదితర వస్తువులను విడదీసి మిగిలిన పదార్థాల నుండి కంపోస్ట్ తయారు చేయాలి అయితే చెత్త నుండి సంపద కేంద్రాలు మాత్రం కేవలం అలంకార ప్రాయంగా మాత్రమే మిగిలిపోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెత్త నుండి సంపద కేంద్రాలకు వచ్చే నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి ఈ కేంద్రాలను పటిష్టపరిచి పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని వలసపాకల గ్రామస్తులు కోరుతున్నారు.

# తప్పుడు మెడికల్ సర్టిఫికెట్‌తో హైకోర్టుకు బోరుగడ్డ టోకరా..!

**- రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్**
**- తల్లి అనారోగ్యం పేరుతో ఒకసారి మధ్యంతర బెయిలు**
**- మధ్యంతర బెయిలు పొడిగించాలంటూ మరోమారు పిటిషన్**
**- గుంటూరులోని లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుడు ఇచ్చినట్టుగా మెడికల్ సర్టిఫికెట్**
**- మళ్లీ మధ్యంతర బెయిలు మంజూరు చేసిన హైకోర్టు**
**- తామివ్వలేదన్న ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్ వెల్లడి**
**- నకిలీ సర్టిఫికెట్‌తో కోర్టును మోసగించినందుకు చర్యలకు సిద్ధమవుతున్న పోలీసులు**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, వారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించిన కేసులో అరెస్ట్ అయిన రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కుమార్ హైకోర్టును తప్పుదోవ పట్టించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తన తల్లి పద్మావతి అనారోగ్యంతో బాధపడుతున్నారని తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ సమర్పించి, మధ్యంతర బెయిలు పొందిన విషయం తాజాగా బయటపడింది. అనంతపురంలో నమోదైన కేసులో రాజమహేంద్రవరం జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బోరుగడ్డ.. తన తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఆమెను చూసేందుకు మధ్యంతర బెయిలు ఇవ్వాలని కోరుతూ గత నెల 14న హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో అదే నెల 15 నుంచి 28 వరకు కోర్టు మధ్యంతర బెయిలు సంబంధిత కోర్టు మంజూరు చేసింది. గడువు ముగిసిన తర్వాత 28న సాయంత్రం ఆయన లొంగిపోయారు. అయితే, మార్చి ఒకటో తేదీన బోరుగడ్డ హైకోర్టులో మరో పిటిషన్ వేస్తూ మధ్యంతర బెయిలును పొడిగించాలని ఆయన కోరారు. తల్లికి తాను ఒక్కడినే కుమారుడినని, ప్రస్తుతం ఆమె చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని, రెండు వారాలపాటు చికిత్స అవసరమని కాబట్టి మధ్యంతర బెయిలు పొడిగించాలని కోరారు. ఈ వాదనకు బలం చేకూరేలా గుంటూరులోని లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్ పీవీ రాఘవశర్మ ఇచ్చినట్టుగా ఓ మెడికల్ నకిలీ సర్టిఫికెట్‌ను సమర్పించారు. పోలీసుల తరపున వాదనలు వినిపించిన ఏపీపీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. బోరుగడ్డ సమర్పించిన మెడికల్ సర్టిఫికెట్‌లోని వాస్తవికతను నిగ్గు తేల్చేందుకు పోలీసులకు అనుమతినిచ్చింది. ఒకవేళ తప్పుడు ధ్రువీకరణ పత్రం అని తేలితే చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ మార్చి 11 వరకు బోరుగడ్డకు మధ్యంతర బెయిలు ఇచ్చింది. పోలీసుల విచారణలో బోరుగడ్డ సమర్పించిన మెడికల్ సర్టిఫికెట్ నకిలీదని తేలింది. బోరుగడ్డ తల్లి పద్మావతి చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందడం నిజమే అయినా, ఆమె ఫిబ్రవరిలోనే డిశ్చార్జ్ అయినట్టు పోలీస్ శాఖ సిబ్బంది గుర్తించారు. దీంతో సర్టిఫికెట్ ఇచ్చినట్టుగా చెబుతున్న లలిత ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా. వారు తాము అలాంటి సర్టిఫికెట్ ఇవ్వలేదని, పద్మావతి తమ వద్ద చికిత్స పొందలేదని తెలపడంతో ఎంక్వయిరీ కి వెళ్లిన పోలీస్ లు నివ్వెరపోయారు. పద్మావతికి సంబంధించి తాము ఎలాంటి మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వలేదని ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్ పీవీ రాఘవశర్మ సంబంధిత పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో తప్పుడు సర్టిఫికెట్‌తో కోర్టును మోసగించిన అనిల్ వ్యవహారాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లవలసిన భాధ్యత సంభందిత పోలీస్ శాఖకు ఉంది.ఈ వ్యవహారంలో ఆయనపై మరో కేసు నమోదు చేయాలని వారు యోచిస్తున్నారు. కాగా, తప్పుడు సర్టిఫికెట్‌తో కోర్టును మోసగించిన బోరుగడ్డ ఎక్కడ ఉంటున్నారు... అనే దానిపై పూర్తి సమాచారం రాబట్ట లేనట్టు సమాచారం...? ఏం చేస్తున్నారన్న దానిపై పోలీసులు ఆరా తీసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం




# మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- అనుక్షణం ప్రజల ఈతి బాధలు తీర్చాలనే ఆలోచన**
**- అనునిత్యం నియోజకవర్గం అభివృద్ధి కోసం తపన**
**- కోమటిరెడ్డి రాజ్ గోపాలుడి సంకల్పబలం - కరువు నేలకు కృష్ణా జలం**
**- నడి ఎండాకాలంలో గ్రామాలకు నదీజలాలు- ఆనందం వ్యక్తం చేస్తున్న జనాలు**
**- మునుగోడు మండలంలో నెర్రెలు బారిన పొలాలకు, గొంతెండుతున్న జీవులకు, అడుగంటుతున్న భూగర్భ జలాలకు కృష్ణా జలాలతో ఆయువు పోస్తున్న రాజ్ గోపాల్ రెడ్డి**
**- తమ భూముల్లోకి కృష్ణ జలాలు రావడంతో ఆనందంతో రాజ్ గోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం పూలాభిషేకం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు**


మునుగోడు మార్చి 07 (నిజం న్యూస్): మునుగోడు మండల ప్రజల దాహార్తి తీర్చడానికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి కిలోమీటర్ మేర సొంత ఖర్చులతో కాలువ తవ్వించడంతో మునుగోడు మండల గ్రామాల్లో కృష్ణ నీళ్లు పరవళ్ళు తొక్కుతున్నాయి... వేసవికాలంలో రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో ఒకవైపు పంటలు ఎండిపోతున్నాయి మరోవైపు తాగునీటి కూడా కటకట ఏర్పడింది.. దీంతో మునుగోడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ సమస్యను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా... వెంటనే నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని కోరారు... అయితే మునుగోడు మండలంలోని గ్రామాలకు కృష్ణా జలాలు రావడానికి ఎటువంటి కెనాల్ సౌకర్యం లేకపోవడంతో... యుద్ధ ప్రాతిపదికన తన సొంత డబ్బులతో కిలోమీటర్ మేర కాలువ తవ్వించారు... ఈ కాలువ ద్వారా ఇప్పటికే చిట్యాల మండలం నేరడ గ్రామం, ఎలికట్టే గ్రామాలలో ఉన్న చెరువులోకి నీరు చేరింది... అక్కడినుండి ఈరోజు మునుగోడు మండలం రత్తిపల్లి , పులిపల్పుల, గంగోరిగూడెం, కల్వ లపల్లి గ్రామాలకు కృష్ణా జలాలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు... కృష్ణా జలాలు తమ భూములను తడపడంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి సంతోషంతో పాలాభిషేకం పూలాభిషేకం నిర్వహించారు రైతుల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంకల్ప బలం వల్లనే ఈరోజు తమ గ్రామాలకు కృష్ణ జలాలు వచ్చాయని ఆయన మేలు ఎప్పటికీ మర్చిపోలేమని ఈ భూమి ఆకాశం ఉన్నన్ని నాళ్ళు ఆయన పేరు చిరస్థాయిగా మునుగోడు మండల ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిసిసిబి చైర్మన్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచి మాధగోని రాజేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...



# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొండం నాగరాజు

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్.**

తుర్కపల్లి, మార్చ్ 07(నిజం చెపుతాం) :సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా తుర్కపల్లి మండలానికి చెందిన కొండం నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.



RIGHT TO INFORMATION ACT ACTIVIST'S FORUM
TELANGANA STATE
(Regd.No:671/2024)

తేదీ: 06-03-2025

నియామక పత్రం

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరం సంస్థ నందు శ్రీ/శ్రీమతి ......కొండం నాగరాజు తండ్రి చంద్రయ్య......అనే వారిని ......జిల్లా ప్రధాన కార్యదర్శి- యాదాద్రి భువనగిరి...... హోదాలో నియమించనైనది.ఈ రోజు నుండి సంస్థ నియమనిబంధనల ప్రకారం. క్రమశిక్షణతో సంస్థ నందు భాద్యతలు చేపడుతూ.ఒక వేళ క్రమశిక్షణలు ఉల్లంఘించినచో సంస్థ నియమనిబంధనల ప్రకారం మీ పైన చర్యలు తీసుకొని పదవి నుండి తొలగించబడును.

పేరు : కొండం నాగరాజు
హోదా : జిల్లా ప్రధాన కార్యదర్శి - యాదాద్రి భువనగిరి
గ్రామం : 2-144/1, దత్తాయిపల్లి
మండలం : తుర్కపల్లి (ఎం)
జిల్లా : యాదాద్రి భువనగిరి
పిన్‌కోడ్ : 508115
ఫోన్ నెంబర్ : 8464012880

Bathula Ganesh
రాష్ట్ర అధ్యక్షులు

# రాష్ట్ర స్థాయి శ్రీ విశ్వావసు నామ ఉగాది పద్య మరియు వచన కవితల పోటీలు

చౌటుప్పల్,మార్చి 7 (నిజం చెపుతాం):అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ మరియు శ్రీ విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో "నేల తల్లిని కాపాడుదాం–సహజ వనరులను సంరక్షించుదాం" అను అంశంపై పద్య మరియు వచన కవితల పోటీని నిర్వహించి విజేతలకు రాచకొండ పురస్కారంతో పాటు నగదు పారితోషికం అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య,సంస్థ అధ్యక్షులు మోటే సత్తయ్య,సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.తమ కవితలను 25 మార్చి 2025 వరకు అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఇంటి నెంబర్ 1–19/4 శ్రీ మార్కండేయ నగర్చౌటుప్పల జిల్లా యాదాద్రి భువనగిరి చిరునామాకు పంపించ గలరు. వివరాలకు 98481 75503 ను సంప్రదించగలరు. విజేతలకు శ్రీ విశ్వావసు ఉగాది కవి సమ్మేళనములో పురస్కారం అందజేయబడునని తెలిపారు.

# చేతకాని హామీలు ఇవ్వకండి..

## - గ్రామపంచాయతీ కార్మికులను మోసం చేయకండి.




గార్ల, మార్చి 7, నిజం న్యూస్:–రాష్ట్ర కమిటీ సిఐటియు పిలుపులో భాగంగా గార్ల మండల కేంద్రం వద్ద ఎంపీడీవో ఆఫీస్ నందు, ఎన్నికల సందర్భంగా చేతకాని హామీలు ఇచ్చి కార్మికులను మోసం చేస్తున్నారని, హామీలు నెరవేర్చకుంటే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవలని వస్తుందని గ్రామపంచాయతీ జిల్లా నాయకులు బి ,అప్పిరెడ్డి హెచ్చరించారు. ప్రధాన సమస్యల పై ధర్నా నిర్వహించి డిమాండ్స్ పరిష్కారం చేయాలని 51 జీవో రద్దు చేయాలని కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని కల్పించాలని 15 లక్షల ఇన్సూరెన్స్ చేపించాలని ఇతర డిమాండ్స్ పై మెమొరాండం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు పిడమర్తి దాసు మండల కార్యదర్శి దస్తగిరి కిరణ్ నరేష్ బంగారయ్య వీరస్వామి ప్రేమ్చంద్ ప్రభాకర్ రమేష్ ప్రవీణ్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

# హలో పద్మశాలి.. చలో హైదరాబాద్..



## - పద్మశాలి మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరు కావాలి-జిల్లా అధ్యక్షులు: గోనే భాస్కర్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 7: హదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం రోజున జరిగే 17 వ అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభ మరియు ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పద్మశాలీలు హాజరై పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి, రెడ్డి కాలనీ మంజునాథ టెక్స్టైల్స్ వద్ద హలో పద్మశాలి.. చలో హైదరాబాద్.. అనే పోస్టర్ని జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో పద్మశాలి జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ హక్కుల సాధనకు పద్మశాలీలంతా ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలుపుతూ, రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొనే సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ సభకి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ బహిరంగ సభకి జిల్లాలోని అన్ని మండలాల నుండి పద్మశాలీలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు షేర్ కుమార్, భీమనాథుని సత్యనారాయణ, క్యాతం సతీష్ కుమార్, పాసిగంటి శ్రీనివాస్, కొండబత్తుని మార్కండేయ, పల్నాటి రవీందర్, రాచర్ల చంద్రమౌళి, గుండేటి శ్రీనివాస్, పెనుమల్ల రమేష్, కుసుమ చంద్రశేఖర్, కోడలు శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

## - నీలం పద్మ కృష్ణవేణి





ఆలేరు మార్చి 7 (నిజం చెపుతాందేశంలో మహిళలందరినీ ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఇన్చార్జి స్టేట్ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళా సభ్యత్వలలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో ఒక లక్ష 400 సభ్యత్వాలను చేసి అన్ని రాష్ట్రాల కంటే ముందజలో నిలబడిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సభ్యత్వాల ద్వారానే పదవులు ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు 6 గ్యారంటీలలో భాగంగా అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన దేశంలో ఎక్కడ లేని విధంగా ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ అన్నారు.అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం 500 కే గ్యాస్ సిలిండర్ గృహ అవసరాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.మహిళా శక్తి పథకాల ద్వారా మహిళలలో క్యాంటీన్లు పెట్టుకోవడానికి ఆర్థిక సహాయం అందించిందన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యపరంగా సేవలందిస్తున్న ఏఎన్ఎం లను మరియు ఆశ వర్కర్లకు జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. స్టేట్ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి,జనరల్ సెక్రెటరీ దివ్య,సెక్రెటరీ కళ్యాణి జిల్లా సభ్యులతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.సభ్యత్వాలు చేసిన వారికి పదవులు తప్పకుండా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సునీత జిల్లా ఉపాధ్యక్షురాలు నీరజ,జనరల్ సెక్రెటరీ లు వనజ రెడ్డి,కవిత,లక్ష్మి,పరంజ్యోతి,యాట విజయ,సిద్ధి లక్ష్మి, స్వరాజ్, వరాదేవి, నాగ లక్ష్మి, రఖానీ, దీవ, రజిత, పావని, అనిత, అన్నెవు పద్మ,స్వాతి,గుండు జ్యోతి,కస్తూరి,చింతకింది రేణుక,జ్యోతి,భానుమతి,పద్మ,ఎల్లమ్మ,కేతమ్మ మండల కమిటీ మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు మొదలగువారు పాల్గొన్నారు

# మహిళా సమైఖ్యతతోనే మహిళా సమానత సాధ్యం

## - పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత



ఆలేరు మార్చి 7 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్య వైశ్య భవనంలో అంతర్జీతీయ శ్రామిక మహిళా పోరాట దినం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో పాల్గొన్న సీత మాట్లాడుతూ ప్రస్తుత దోపిడీ వ్యవస్థను కాపాడుతున్న పాలక వర్గాలు సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల ప్రజలలో భాగమైన మహిళలను పురుషాధిక్య భావజాలంతో అనగదొక్కడమే లక్ష్యంగా పని చేస్తున్నదని,అందులో భాగమే నేడు దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న విపరీతమైన అవమానకరమైన,అనాగరిక దాడులు గ్యాంగ్ రేఫ్ లు,హత్యలు జరుగుతున్నాయని ఆవేదన చెందారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం ఇచ్చిన పోరాట స్ఫూర్తి ఏదైతే ఉన్నదో ఆ స్ఫూర్తి చాలా ప్రభావ వంతమైనదని,క్లారా జెట్కిన్ కమ్యూనిస్టు గొప్ప నాయకురాలని ప్రపంచంలో ఉన్న పీడిత మహిళలు సంఘటితంగా పోరుబాటలో నడవాలని,అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం ఉనికిలోకి రావడానికి క్లార జెట్కిన్ ప్రముఖంగా పోరాడిందని అంతకు ముందు మహిళలకు ఓటు హక్కు, జీవించే హక్కు,సౌకర్యాలు,వేతనాలు ఏవీ లేకుండానే దుర్భరమైన జీవితాలను గడిపారని అన్నారు.ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి మాట్లాడుతూ మహిళల పట్ల బీజేపీ మోడీ ప్రభుత్వం కోతలకు పోవడమే తప్ప వారి అభివృద్ధికి తోడ్పాటునందించే ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మణిపూర్,గుజరాత్,ఉత్తరప్రదేశ్ తదితర బీ జే పీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై ఘాయిత్యాలు,ఆగడాలు,అత్యాచారాలు,గ్యాంగ్ రేఫ్ లు,హత్యలు కోకొల్లలుగా జరుగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు మాలోత్ సుగుణ,కొంగారి యాదమ్మ,పద్మ,శశిరేఖ,గడ్డం పద్మ,బేజాడి వినోద,మామిడాల లక్ష్మి,తమ్మడి ఉమా,గడ్డం లక్ష్మి,కొమ్మిడి లత,పుల్లంగారి ముత్తమ్మ,బత్తెం ఉప్పలమ్మ,బాత్తెం నరసమ్మ,గడ్డం వెంకమ్మ,గడ్డం ధనూజ,మామిడాల లావణ్య,మామిడాల సంతోష,గడ్డం పద్మ,సంతోష, బోయిన లక్ష్మి,దార సుగుణ,జూకంటి సాయమ్మ,ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్,కళ్లెపు అడవయ్య,బేజాడి కుమార్, గడ్డం నాగరాజు,పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాటను విజయవంతం చేయండి

## - కల్లూరి మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




ఆలేరు మార్చి 7 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశములో వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధన కోసం మార్చి 4న ప్రారంభమైన సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆలేరు పట్టణం లోని ప్రతి వార్డులో ప్రజలను కలిసి ఇంటింటి సర్వే ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం మున్సిపల్,రెవెన్యూ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని అన్నారు.ఆలేరు పట్టణ ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు బీడీ కార్మికుల పెన్షన్లు వృద్ధాప్య,వితంతు,ఒంటరి మహిళ పెన్షన్లు ఇవ్వకపోవడం వలన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని అన్నారు.అంతే కాకుండా ఆలేరు నియోజకవర్గ కేంద్రం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని,మౌలిక వసతుల కల్పనలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు.గత సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం,ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు,100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం,ఆలేరు పట్టణ ప్రజలకు కలగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో పోరు బాటలో భాగంగా పట్టణంలోని ప్రతి సమస్యను గుర్తించి వాటి సాధన కోసం జరిగే ప్రజా పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్,పట్టణ నాయకులు మోరిగాడి రమేష్,సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్,ఘనగాని మల్లేశం,రాజేష్,కాసుల నరేష్,వడ్డేమాన్ విప్లవ్,మాదాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ఉంటాం..

## -రైతుల పక్షాన పోరాడుతాం
## -కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని రైతులు గట్టిగా కోరుకుంటున్నారు
## -డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి
## -ఎండిన పొలాల పరిశీలన



యాదగిరిగుట్ట,మార్చి 7(నిజం చెపుతాం)కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రైతులు కోరుకుంటున్నారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.కోతకు వచ్చిన పంటలు నీరు అందక,లో వోల్టేజ్ తో మోటార్లు సరిగా నడవక పూర్తిగా ఎండిపోయిన పంటలను చూస్తుంటే ఏడుపొస్తోందని మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం మండలంలోని మాసాపేట గ్రామానికి చెందిన యువరైతు ఎమ్మ శ్రీకాంత్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇప్పటి వరకూ ఎంత పెట్టుబడి పెట్టావని రైతును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని రాబోయేది కేసీఆర్ పాలనేనని అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.శ్రీకాంత్ తన భార్య మెడలో నుంచి బంగారాన్ని కుదరబెట్టి వ్యవసాయం చేస్తే నాలుగు ఎకరాల భూమి పూర్తిగా ఎండిపోయింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోష పట్టిస్తున్నాడని మండిపడ్డారు.రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీళ్లు తీసుకొచ్చామని నా పేరు నీళ్ల ఐలయ్య అని ప్రగల్భాలు పలుకుతున్నాడని మండిపడ్డాడు. నీళ్ల ఐలయ్య కాదని కరువు తెచ్చిన ఐలయ్య అని అన్నారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు. త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు హరీష్ రావు, కేటీఆర్ సిద్ధమవుతున్నారని తెలిపారు . ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదని, కేసీఆర్ పాలనలో పంటలు ఎండిపోయిన దాఖలాలు లేవన్నారు. లో ఓల్టేజీ కరెంట్ కారణంగా పంటలకు నీళ్లు పారడం లేదన్నారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, గొట్టిపర్తి బాలరాజు, గునుగంటి బాబురావు, బుడిగే నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే..పెండింగ్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించండి

జయశంకర్ భూపాలపల్లి/చిట్యాల(నిజం చెపుతాం) మార్చి 7: భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండలం నాయకులు సరిగోమ్ముల అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ లీడర్ అంబాల అనిల్ కుమార్ మాదిగ మాట్లాడుతు.. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న అధికారులకు ప్రజల మీద బాధ్యత ఉంటే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను స్పందించి పరిష్కరించాలి అని కోరారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి స్పందించి, సమస్యలు ప్రభుత్వానికి దృష్టికి తీసుకోవాలి. 100 పడకల హాస్పటల్ సూపరిండెంట్ హాస్పటల్లో ఉన్న సమస్యలు జిల్లాలో ఉన్న, పై అధికారుల జాబితాలో తెలియజేయాలి. డిఎంహెచ్వో జిల్లా మెడికల్ ఆఫీసర్ పెండింగ్లో ఉన్న సమస్యలు తక్షణమే ప్రభుత్వానికి తెలియజేయాలి అని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి పేద వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలి ఈ బాధ్యత ప్రభుత్వానిదే ప్రభుత్వ అధికారులదే ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించాలి అని ఎంఎస్ఎఫ్ అంబాల అనిల్ కుమార్ తెలియజేశారు. జిల్లా కేంద్రం లో పేద వర్గాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో పెండింగ్లో ఉన్న పలు సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పేద ప్రజల పైన బాధ్యత లేనట్టు ప్రజలకు ఉన్న సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యాన్ని వహిస్తున్న ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ మరియు ఎమ్మారై స్కానింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని, లీడర్ అంబాల అనిల్ కుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ప్రజల కోసం ప్రజాస్వామ్యంలో బతుకుతున్న అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉండే విధంగా చూడాలని మరియు ఉచిత నాణ్యమైన వైద్యంతోపాటు అన్ని సమస్యలకు నాణ్యమైన మెడిసిన్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వా అదికారులను మీడియా సందర్భంగా కోరారు. జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ తక్షణమే సమస్యలకు పరిష్కార మార్గం చూపకపోతే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని జిల్లాలో ఉన్న అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ముందు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ధర్నాలు రాస్తారోకోలు మరియు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు స్థానిక అధికారులు స్పందించే వరకు కలెక్టరేట్ ముందు ధర్నా కలెక్టరేట్ ముట్టడిస్తామని తెలియజేశారు. అంబాల అనిల్ కుమార్ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ నాయకులు ఆరేపల్లి వెంకటేష్, సరిగోమ్ముల అంజి, రాఘవపురం శ్రీశాంత్, కిరణ్, మహేష్, రాజు మరియు తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## కోటగుళ్లను సందర్శించిన బిట్స్ విద్యార్థులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 7:భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని నర్సరీ మరియు ఎల్.కె.జి విద్యార్థులు విద్యా వైజ్ఞానిక విహార యాత్రలో భాగంగా ప్రాచీన దేవాలయమైన కోటగుళ్ళు దేవాలయంను సందర్శించారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఈ విహార యాత్రలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని దానిలో భాగంగానే చిన్నారులను అతి ప్రాచీనమైనటువంటి ఈ ప్రదేశానికి తీసుకువచ్చామని, తద్వారా విద్యార్థులకు చరిత్రతో పాటు అనేక విషయాలు తెలుసుకుంటారని, ఈ సంపదను పర్యవేక్షించడంలో విద్యార్థులు తమ వంతు పాత్రను పోషిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్య, ఆట,పాటలతో పాటు వైజ్ఞానిక యాత్రలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని, అందుకే విద్యార్థులను విభాగాల వారిగా ఈ యాత్రలకు తీసుకు వెళ్తున్నామని తెలియజేశారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కూడా సందర్శించారు.

## పోలీస్ స్టేషన్ విశ్రాంతి గదిలో మద్యం సేవించిన ఇద్దరు పోలీసులు సస్పెండ్

**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్.విచారణ జరిపి రిపోర్టు పంపారు.**

**- ఎస్పీ రిపోర్టు పై ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 7,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్, కానిస్టేబుల్ సుధాకర్ ను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి .మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్ పైన విశ్రాంతి గదిలో ఇద్దరు బయట వ్యక్తులతో కలిసి మద్యం సేవించారని సిబ్బందిపై ఆరోపణతో ఫోటో సోషల్ మీడియా లో వైరల్ కాగా ఇట్టి ఘటనపై విచారణ జరిపి హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ పై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, రిపోర్ట్ పంపగా ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి, ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# మహిళలను వ్యాపార సరుకుగా మార్చిన పాలకులు

### చంద్ర అరుణ, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 7,( నిజం న్యూస్)సృష్టికి మూలమైన మహిళలను గౌరవిస్తున్నామనే పేరుతో వ్యాపార సరుకుగా మార్చి అబద్దాలతో కాలమెల్ల తీస్తున్నారని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు )రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు.. పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అరుణ మాట్లాడుతూ మన దేశంలో 164 మంది ఎమ్మెల్యేలు ఎంపీలు మహిళలపై అత్యాచారాలు వేధించిన కేసులతో నేడు పరిపాలకులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేర చరిత్ర ఉన్న ప్రజా ప్రతినిధుల పాలనలో మహిళలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. కొన్నిచోట్ల అధికార పార్టీ నేతలు అధికారులు కూడా మహిళలపై అత్యాచారాలు వేధింపులు హత్యలలో పాల్గొనటం కేసులు నమోదు కావడం సిగ్గుచేటు అన్నారు. కాలం చెల్లిన మనుధర్మాన్ని పునరుద్ధరిస్తూ సతీసహగమనాన్ని, వితంతు పునర్వివాహాన్ని అమలు చేయటానికి చూస్తున్నారని అన్నారు. అనేక చారిత్రాత్మక పోరాటాలతో రద్దయిన మూఢ ఆచారాలు అర్థం లేని సాంప్రదాయాలు ఉనికిలోకి తేవటానికి హిందుత్వవాదులు చాప కింద నీరుల వ్యూహాలు పన్నుతున్నారని ఆరాధించారు. పురుషాధిక్య భావజాలం నర నరాన నింపుకున్న కుటుంబ వ్యవస్థ లో అందరూ సమానమే అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని చైతన్యాన్ని తెలుసుకోవాలన్నారు. మరోవైపు మహిళా అందాన్ని వ్యాపార వస్తువుగా మార్చిన బహుళ జాతి కంపెనీలు పెట్టుబడిదారులు విలువలను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వ్యవస్థ మారినప్పుడు మాత్రమే మహిళలకు అవకాశాలు అమలు అవుతాయని అరుణ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్ల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అందుకోసం జరిగే పోరాటాలలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు కల్తీ ఎర్రక్క అధ్యక్షత వహించగా ముయ్యబోయిన భద్రక్క, పళ్ళ సోమక్క తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాములమ్మ, లక్ష్మి ,ఎలేంద్ర, రమ, నాగలక్ష్మి, విజయ, రాధమ్మ, ఏలెంద్ర, రాములమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## క్షయ వ్యాధిని అంతం చేయాలి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 07 నిజం న్యూస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ లో క్షయ (టీబి )వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, మరియు జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న .గ్రామాల నుండి తేమడా (కళ్ళే )54 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స మరియు రూపాయలు 500 పరితోశకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 42 మందికి ప్రతి నెల టీబి మందులు ఇవ్వడం జరుగుతుందని,అదేవిదంగా మండలం లో టీబి ని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లి పాద పూజలో తరించిన చిన్నారులు..

గూడూరు ప్రతినిధి మార్చి 07 నిజం చెబుతాం గూడూరు మండలం లోగుండెంగ ప్రాథమికోన్నత పాఠశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజు గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి తల్లులను పాఠశాలకు ఆహ్వానించి పాదపూజలు చేసి వారి దీవెనలను అందుకోవడం జరిగింది. కనుల విందుగా జరిగిన ఈ వినూత్న కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఎం భాగ్యలక్ష్మి గారు పాల్గొని మాట్లాడుతూ స్త్రీమూర్తులను స్మరించుకోవట్లో పాఠశాల బృందం చేసిన కృషిని కొనియాడారు. తల్లులు నిత్యం కుటుంబ భారం మోస్తూ కుటుంబ సభ్యులను, చిన్నారులను ప్రేమ అనురాగాలతో చూసుకుంటున్న వారికి ఒక అపురూప అవకాశాన్ని కల్పించి గౌరవించుకోవడం సత్సంప్రదాయం ఎప్పుడు కొనసాగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి సువర్ణ మరియు శ్రీమతి ఉష గార్లను అనంతరం పాఠశాల బృందం పూలమాల శాలువతో సత్కరించడం జరిగింది.ఉదయం సెల్ఫ్ గవర్నమెంట్ డే కార్యక్రమంలో చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిణిగా కుమారి కందిక మణిహర్షిత, మండల విద్యాధికారిణిగా కుమారి బాదావత్ వసంత, ప్రధానోపాధ్యాయులుగా గుగులోత్ నితిన్ ఉపాధ్యాయ బృందంగా వర్షశ్రీ,అక్షయ, స్వాతి, దయాకర్, పవన్ కళ్యాణ్, నాగచైతన్య, జగదీశ్వర్, నాని, రాహుల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాజుగారు వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ భావి జీవితంలో విద్యార్థిని విద్యార్థులు మంచి నడవడికతో నైతిక విలువలను పెంపొందించుకొని సమాజంలో అత్యంత విలువైన ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడి రాణించాలని విద్యార్థులను ఆశీర్వదించి వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. బీర్బల్ తండా ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ , కొడిపాక రమేష్ , నీలం రమేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పరీక్షల సందర్భంగా విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న



**- ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మంగీలాల.**

గార్ల, మార్చి 7, నిజం న్యూస్:-స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఎంపీపీఎస్ పెద్దకిష్టాపురం పాఠశాలను మార్చి ఏడో తారీకు శుక్రవారం నాడు జిల్లా ఎల్ హెచ్ పి గిరిజన నాయకులు సందర్శించి 5 వ తరగతి విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్ రాయడానికి పరీక్ష సామాగ్రిని(ఫ్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు స్కేళ్ళు)అందించిన వాంకుడోత్ మంగీలాల్ ఎల్ హెచ్ పి ఎస్ ఏక్ మత్రో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అందించిన మంగీలాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదగాలని విద్యను కష్టపడి నేర్చుకొని ఇష్టంగా పరీక్షలు రాయాలని సూచించారు ఎవరు కూడా అధైర్య పడకూడదని విద్యార్థులకు ఏ సహాయం కావాలన్నా తనవంతు కృషి చేస్తానని మంగీలాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ ఉపాధ్యాయులు, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 7(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ: ప్రతి పౌరులు సమాచార హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సహ చట్టం సామాన్యుడికి వజ్రాయుధమని, ప్రభుత్వ పనితీరును...అధికారుల జవాబుదారితనాన్ని.... పెంపొందించే విధంగా సహ చట్టం సహకరిస్తుందని, అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడంలో సహ చట్టాల పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ సభ్యులు నిరంతరం అక్షరాసులైన ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల గొంతుకగా సొసైటీ సభ్యులు గొంతెత్తి సామాన్యులకు కావాల్సిన సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న సభ్యులను అభినందించారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ మాట్లాడుతూ:ఈ విజ్ఞాన కాలంలో సహ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా, అ ది . కా ం ఁ ు ల న ు జ వా బు దా రీ త న ం గా , సమాజాన్ని అవినీతి రహితంగా నిర్మించాలంటే ప్రతి ఒక్కరూ సహ చట్టాలపై అవగాహన పొంది ఇతరులకు తెలియజేయాలని కోరారు. అలాగే పలు ముఖ్యమైన చట్టాలను తెలుపుతూ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సెక్షన్ 2(జె)1 పనులను పత్రాలను తనిఖీ చేసే హక్కు, సెక్షన్ 4(4) స్థానిక అధికార భాషలో చెప్పాలి, సెక్షన్ 6(3) దరఖాస్తు సంబంధిత అధికారికి బదిలీ. సెక్షన్ 4(1)(8) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు శాఖపరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహ చట్టం వరంగల్ జిల్లా మీడియా కన్వీనర్ కల్లేపు గణేష్ పాల్గొన్నారు.



## బీటీ 3 విత్తనాలు అమ్మితే కఠినమైన చర్యలు



**- మండల వ్యవసాయ అధికారి బి వీరసింగ్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 07 నిజం న్యూస్ గుండెపూడి గ్రామంలో జరిగిన మీటింగ్ లో భాగంగా బీటీ 3 పత్తి విత్తనాలు వేయడం వలన ఆనారోగ్య సమస్యలు (క్యాన్సర్) లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. మరియు ఈ బీటీ 3 విత్తనాలు వేయకుడదు అని మండల వ్యవసాయ అధికారి గారు చెప్పడం జరిగింది. ఈ బీటీ 3 విత్తనాలు గ్రామాలలో ఎవరైనా విక్రయించినట్లయితే 6 స%శీ%. జైలు శిక్ష, మరియు కఠిన చేర్యాలు తీసుకోబడును మరియు ఎవరైనా విక్రయించిన యెడల మండల వ్యసాయ అధికారి కి ఇన్ఫర్మేషన్ ఇవ్వగలరు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొనినవారు. అగ్రికల్చర్ సహాయ వ్యవసాయ సంచాలకులు వి విజయ్ చంద్ర, మరియు మండల వ్యవసాయ అధికారి, బి. వీర సింగ్ మరియు ఎస్ఐ బి. సతీష్ , మరియు వ్యవసాయ విస్తరణ అధికారి వి. సైదమ్మా , మరియు గ్రామ రైతు సోదరులు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ ప్రాంత ప్రజలే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బురిడీ వైద్యం

**- స్వచ్ఛంద సంస్థ పేరు చెప్పి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న వైనం**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 07 నిజం న్యూస్ సురక్ష లైఫ్ కేర్ సొసైటీ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఫుల్ బాడీ స్కానింగ్ శిబిరం పేరుతో మరిపెడ మండలం,వీరారం గ్రామంలోని పాత పంచాయతీ భవనంలో శిబిరాన్ని ఏర్పాటు చేసి, ఉచిత వైద్యం పేరుతో గ్రామాల్లో ప్రచారం చేసి, ఓ చిన్న పరికరం సాయంతో శరీరంలో ఉండే అన్ని రకాల రుగ్మతలను గుర్తిస్తుందని చెబుతూ పెద్ద పెద్ద రోగాల పేర్లు చెబుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ అమాయక ప్రజలకు సిరఫ్ లు మందులు అంటగడుతున్నారుఇప్పటికే ఈ స్వచ్ఛంద సంస్థ పేరుతో మరిపెడ మండలంలోని గిరిపురం, తానచర్ల, వెంకంపాడు, ఆనేపురం,చిల్లంచర్ల,ఎల్లంపేట అబ్బాయిపాలెం,గాలివారిగూడెం,బీచ్ రాజు పల్లి గ్రామాలలో




గత రెండు నెలలుగా క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు చేసే వారికి ఎలాంటి విద్యా అర్హతలు లేకపోవడంతో పాటు, వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ మనిషిలో ఉండే పెద్ద పెద్ద రోగాల పేర్లు చెబుతూ,అమాయక గ్రామీణ ప్రజలకు మందులు అంటగడుతున్నారు.వీరారం గ్రామంలో పరీక్ష చేయించుకున్న ప్రజలను వివరణ కోరగా, మాకు ఫ్రీ క్యాంప్ అని చెప్పి మొత్తం బాడీ చెకప్ పేరుతో, గత 12 సంవత్సరాలుగా మీ శరీరంలో ఉన్న అనేక ఆరోగ్య సమస్యలను చెబుతామని స్కానింగ్ సెంటర్లో ఉండే చిన్న పరికరంతో టెస్ట్ చేస్తూ మీ శరీరంలో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మందులు రాసి వారే మాకు 600 ,700 కు అంటగడుతున్నారని వాపోయారు.అనంతరంమరిపెడ ప్రాథమిక వైద్యాధికారి గుగులోత్ రవి ని వివరణ కోరగాస్వచ్ఛంద సంస్థలు ఉచిత సర్వీస్ అందించాలి కానీ మనిషిలోని రుగ్మతల పేర్లతో మందులు అమ్మడం చేయకూడదని, ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకోవాలని సూచించారు.

# గ్రామపంచాయతీలలో బకాయి పడిన వేతనాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 7(నిజం న్యూస్ ) తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర పిలుపులో భాగంగా ఈరోజు చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటూ గారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బ దాసి అశోక్ మాట్లాడుతూ వివిధ పంచాయతీలలో బకాయి వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు బకాయి పడ్డాయని రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల వలెవేతనాలు చెల్లిస్తామని చెప్పినప్పటికీ వేతనాలు చెల్లించబడలేదు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ అట్టి ప్రకటన అమల్లోకి రాలేదని తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం అనేక



పోరాటాల నిర్వహిస్తున్న దాటవేత ధోరణి అవలంబిస్తుందని రాష్ట్రంలోని అన్ని వర్గాలలో మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కట్టు బానిసల్లా ఉండే జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకువచ్చి ఆదివారం సెలవులు .పండుగ సెలవులు. సమయపాలన .ఇటువంటి అమలు కాకుండా దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ఏ శాఖలో లేని విధానాలను ఈ శాఖలో తీసుకొని వచ్చి పంచాయతీ సిబ్బంది ని చాలా ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఈ పంచాయతీ ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని రాబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ఏవిధంగానైతే అమలుకు తీర్మానం చేశారో రాష్ట్రంలో 90 శాతం దళితులు ఉన్న గ్రామపంచాయతీ ఉద్యోగుల పట్ల ఇబ్బందికరంగా ఉన్నటువంటి 51 జీవోను సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి గారె చొరవ చూపి చర్యలు చేపట్టాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుకై అసెంబ్లీలో ప్రకటన చేయాలని పంచాయతీ సిబ్బందికి న్యాయం చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రతి కార్మికుడి కుటుంబం వీధిన పడకుండా 15 లక్షలు అమలు చేయాలని కోరుతూ బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రంలో ఎండల తీవ్రత బాగా పెరిగినందున ఒక్క పూట పనులకు సిబ్బందికి అవకాశాలు కల్పించాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జన్ను రమేష్ ,కంచె దూడయ్య తుమ్మల పెల్లి ఎల్లమ్మ, ఎస్కే అంకుష్ ,సురేష్ , సాంబయ్య రాజు , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయాల అభివృద్ధికై చేస్తున్న కృషికి కాసుల శోభారాణికి ధాత్రి రత్న సేవా పురస్కారం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 7(నిజం న్యూస్ )ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు రాష్ట్రవ్యాప్తంగా నిస్వార్థంగా సేవలందిస్తున్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో పురస్కారాలను అందజేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో లీడ్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధికై నిత్యం కృషి చేస్తున్న కాసుల శోభారాణి కి ఈ సందర్భంగా 'ధాత్రి రత్న సేవా పురస్కారాన్ని' అందజేశారు.మారుమూల గ్రామాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తూ, బాలికల గురుకులాల్లో పోక్సో చట్టం గురించి మరియు విద్యకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న శోభారాణిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ చైర్మన్ మామిడి భీం రెడ్డి, జిల్లా వైస్ చైర్ పర్సన్ విజయ కుమారి, తదితరులు అభినందించారు. శోభారాణి మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించాలని అన్నారు. గ్రంథాలయాల స్థాపనలో తమను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## సీతారాంపురం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 07 నిజం న్యూస్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సీతారాంపురం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా మనందరినీ గొప్పగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఏ దేశంలో అయితే స్త్రీ పూజించబడుతదో స్త్రీ సమానత్వం పొందుతూ అన్ని విధాలుగా అక్కడ దేవతలు కొలువుంటారని ఒక తల్లిగా ఒక చెల్లిగా అక్కగా ఒక సతీమణిగా తన బాధ్యత నిర్వహిస్తూ సంసారాన్ని సంసారాన్ని కొనసాగిస్తూనే మరొక చేతితో అధికారాన్ని రాజకీయాన్ని ఉద్యోగాలని ఇతర వృత్తులను నిర్వహిస్తూనే ఈ దేశానికి సంపదను పెంపొందించడంలో భాగస్వాములు అవుతున్నారు అన్నారు. అంత మాత్రమే కాదు స్త్రీలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు ఎంతవరకైనా వెళ్లగలరు అది భారతమైనా రామాయణమైన మూలం స్త్రీలే. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా మేడం సువర్ణ అనురాధ మేడం రాధిక మేడం శ్రీదేవి మేడం ఉమారాణి, స్వప్న, భద్ర మరియు వెన్నెల మేడం లను ఘనంగా సన్మానించడం జరిగింది ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం అందరూ పాల్గొనడం జరిగింది

# మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది

**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి,బిసమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి,**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 7,( నిజం న్యూస్)జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు శుక్రవారం జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి ి ఎ ట ా ట ల ని అన్నారు,ఒకమహిళవిజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి,లు మాట్లాడుతూసమాజం,కుటుంబనిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు, వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ



సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు,

## సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




చందుర్తి మార్చ్ 7(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు, గ్రామపంచాయతీలో పని చేసే కార్మికులకు సరియైన భద్రత కల్పించాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు, ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్యాల నరసయ్య, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెబాట పట్టిన సమయంలో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సమయంలో గ్రామపంచాయతీ కార్మికుల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. దీనిపైన ప్రభుత్వం వెంటనే స్పందించాలని, అలాగే ఈ గ్రామపంచాయతీ కార్మికులలో చదువుకున్న కార్యదర్శి సహాయకులుగా నియమించాలని, ప్రభుత్వం ఎప్పుడూ చెప్తుంది, వీఆర్ఏలను మళ్లీ తీసుకు వస్తామని కాబట్టి గ్రామపంచాయతీ కార్మికులు ఎవరైనా చదువుకున్న వారిని గుర్తించి వారికి వీఆర్ఏ పోస్టులు ఇవ్వాలని అన్నారు, అలాగే ముఖ్య ఉద్దేశం ఏమిటంటే గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలుపెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడాలని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి నరేష్,వాసంకిరణ్ కుమార్, కొమ్ము చరణ్, లక్కీ బాబు, రాములు మల్యాల లచ్చయ్య, వజ్రవ్వ, గంగజల, లక్ష్మి, లచ్చవ్వ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ డిక్షనరీల పంపిణి



ఇల్లంతకుంట మర్చి 07(నిజం చెపుతాం ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారం విద్యార్థిని, విద్యార్థులకు 10వ తరగతి ఎగ్జామ్ రాయడానికి పరీక్ష ప్యాడ్స్, పెన్నులను,కంపాస్ బాక్స్ లను కీర్తిశేషులు ఈదులకంటి రిషిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అతని జ్ఞాపకర్తం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి చేతుల మీదగా అందజేయడం జరిగింది.అదేవిధంగా మారవేణి చంద్రశేఖర్ ఇంగ్లీష్ డిక్షనరీలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీనివాస్,దావీద్,ఆనంద్ కుమార్,సురేష్,సంజీవ్, శ్రావణ్ కీర్తిశేషులు రిషిత్ రెడ్డి యొక్క స్నేహితులు దీక్షిత్, సంతోష్,సాయి శివ,అభి,ఆశిష్ పాల్గొన్నారు.

## గోపాల్పేట కే జి టి పబ్లిక్ స్కూల్లో సైన్స్ వేర్ కార్యక్రమం



గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 7 శుక్రవారం (నిజం చెబుతాం)గోపాల్పేట మండల కేంద్రంలోని కేజీటీ పబ్లిక్ స్కూల్లో ప్రిన్సిపల్ భావన్న గారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ వేర్ నిర్వహించడం జరిగింది. విద్యార్థి దశలోనే సైన్స్ ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలని ప్రిన్సిపల్ వివరించారు కార్యక్రమంలో గోపాల్పేట టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుండ్రాతి రాజేష్ గౌడ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ మతిన్ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## బుద్ధ గయ పవిత్ర క్షేత్రాన్ని కాపాడండి

### %-% భారతీయ బౌద్ధ మహాసభ



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 07(నిజం చెపుతాం ).భారతీయ బౌద్ధ మహాసభ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కొంతం మురళీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. భగవాన్ గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర క్షేత్రం బుద్ధ గయను అపవిత్రం చేస్తున్నారనే అంశంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భంతేజీలు బుద్ధగోష్, నాగవజ్ర మాట్లాడుతూ, బుద్ధ గయ పవిత్ర క్షేత్రాన్ని బౌద్ధేతరులు ఆక్రమించి, బుద్ధుని బోధనలు, బౌద్ధ ధర్మానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలను అరికట్టి బుద్ధ గయను పూర్తిగా బౌద్ధులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం దేశ-విదేశ బౌద్ధ భిక్షువులు, బౌద్ధులు, అంబేద్కరీయులు బుద్ధ గయలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారికి మద్దతుగా భారత ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి భుజంగ్ రావ్ గైక్వాడ్, కోశాధికారి సేపురి సిద్దార్థ, బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోళ్ల వెంకట స్వామి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, బొడ్డు లక్ష్మణ్, పాండురంగ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపు పట్ల తపస్ సంబరాలు




నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 07.(నిజం చెపుతాం ) ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపొందడం ఒక చారిత్రాత్మక మలుపు అని తపస్ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ గెలుపు జాతీయవాద శక్తులకు ఉత్సాహంగా పనిచేయడానికి స్ఫూర్తిని కలిగిస్తుందని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మరింత బలోపేతం అయ్యే దిశలో మార్పు కానుందని జిల్లా నాయకులు పేర్కొన్నారు. సంఖ్యా బలం కన్నా సైద్ధాంతిక బలమే గొప్పది అని ఈ విజయం నిరూపించింది అని పలువురు పేర్కొన్నారు.అనంతరం టపాసులు కాల్చి,మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నవీన్ కుమార్,సుదర్శన్,జిల్లా నాయకులు జి.రాజేశ్వర్,ముత్యం,అశోక్,వా,దత్తురాం,జైస్వాల్,ఆర్.రాజేశ్వర్,విఠల్,అరుణ్,భూమన్న,సాయికృష్ణ,పండరి,దత్తత్రి ,చక్రపాణి,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు..

తిరుమలాయపాలెం మార్చి 7 నిజం చెపుతాం న్యూస్,,మండలం పరిధిలోని సుబ్లేడు గ్రామంలో. లింకు వర్కర్ స్కీం (ఎల్ డబ్ల్యూ ఎస్ ) ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పైన . కల ప్రదర్శన ఏర్పాటు చేశారు, కళాకారుల ఆటపాటలతో, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు. నివారణ పైన ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో యువతి యువకులు %ఎ×ఎ% నివారణ మరియు సుఖ వ్యాధులు అంటకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిచారు వ్యాధిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.లింక్ వర్కర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై ప్రతి గ్రామంలో కళజాత కార్యక్రమాలు నిర్వహించడం. వలన ప్రజలకు మేలు అవుతుందని తెలిపారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని.. నివారణ ఒకటే మార్గం అని తెలిపారు. వ్యాధి నియంత్రణకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు మరియు దానికీ సంబధించిన పరీక్షలు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా మందులు తీసుకొనవలని. వారు అవగాహణ కల్పించారు,ఈ కార్యక్రమంలో గంధసిరి ఉపేందర్,మరియు కళాకారులు పొల్లూరి రాము, ప్రేమా కుమారి,పల్లెసుధుల. శ్రీను, నరతి సత్యనారాయణ, నారాయణ, కొమ్మ రామ, పాల్గొన్నారు.

## కోర్టుకు పోకుండానే మధ్యవర్తిత్వం ద్వారానే కేసుల పరిష్కారం..

**- డి. గోపాల్ నారాయణ, మీడియేటర్ మెంబర్, డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్.**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మర్చి 07 (నిజం చెపుతాం)దేశ న్యాయ వితరణ విషయంలో ప్రజలకు కొన్ని ప్రగాఢమైన అభిప్రాయాలు నమ్మకాలు ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి న్యాయం, తొందరగా దొరకదు దొరకనివ్వరు దొరకడం లేదు దొరికిన అది అత్యంత వెలగలది ప్రాణాలు పోతుంటాయి. తరాలు గడుస్తుంటాయి కానీ కోర్టులో దొరికేది వాయిదాలే తప్ప న్యాయం కాదన్నది చాలామంది అభిప్రాయము. ఇంకా చెప్పాలంటే మనము చచ్చేవరకు కోర్టులో న్యాయం దొరకదు అన్నది స్పష్టంగా వినిపించే మాట, జాతీయ జ్యుడిషియల్ డేటా గ్రేట్ చెప్తుంది 85% కేసులు జిల్లా స్థాయిలో పెండింగ్ ఉన్నాయి దేశమంతా ఆరు లక్షల కేసులు 20 నుంచి 30 సంవత్సరాల దాకా పెండింగ్లో ఉన్నాయని తెలుస్తుంది. మనం కోర్టుకు వెళ్లకుండా సమస్యను పరిష్కరించడానికి చట్టపరంగా రెండు మార్గాలు ఉన్నాయి. 1996 చట్టము ఒకటి అర్బిటేషన్ కౌన్సిలేషన్ చట్టం. దీనిని 2021 సవరణ చేసి సివిల్ వివాదాల పరిష్కారంలో కోర్టు ప్రమేయమును తగ్గించింది. నెంబర్ 2 సెప్టెంబర్ 2023లో మధ్యవర్తి చట్టం ద్వారా ఇద్దరు కచ్చిదారుల సురక్షితమైన నిపుణుల సమక్షంలో తమ సమస్యను తామే పరిష్కరించుకొని ఒక ఒప్పంద పత్రం రాసుకునే పరిష్కారము దీనినే మధ్యవర్తిత్వ సభ్యుడు సంతకాలు తీసుకొని మధ్యవర్తించమవుతుంది. ఈ పత్రాన్ని డిక్కీ పరిగణిస్తారు. మీడియేటర్ 2023 సెక్షన్ చెబుతుంది.భూవివాదాలు కాంట్రాక్టులు ఇన్సూరెన్స్ పాలసీలు, చిట్ఫండ్ వివరాలు అప్పులు అపార్ట్మెంట్స్ ఒప్పందాలు లావాదేవీలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించవచ్చు అన్నాచెల్లెళ్ల ఒప్పందాలు కోర్టు మెట్లెక్కకుండా ఈ సమస్యలను పరిష్కరించుకోవచ్చు మధ్యవర్తిత్వం ద్వారా, షాద్నగర్లో ఒక ఎంఆర్ఎఫ్ కంపెనీలో షాప్ లో రిటైర్డ్ ఆర్మీ కె వి ఎల్ రెడ్డి గారు కార్ కు ఎమ్మార్ ఏ ఫ్ టైర్స్ కొనడం జరిగింది. ఆ టైర్లు మూడు నెలలకే క్రాక్ వచ్చి బ్రేస్ట్ అయినయి వారంటి గ్యారెంటీ పీరియడ్ లో వెళ్లి అడుగుతే కేసు డ్రైవింగ్ ద్వారా అని తెలియజేశారు వెంటనే ఇలా ఫార్మర్ లో కేసు వెయ్యడానికి రావడం జరిగింది. ఫోరంలో కేస్ ఫైల్ చేస్తే సుమారుగా 5 నెలలు అవుతుందని. మధ్యవర్తి శ్రీ డాక్టర్. గోపాల్ నారాయణ మీడియేటర్ స్టేట్ కన్స్యూమర్ కమిషన్ వీరు మధ్యవర్తి ద్వారా ఐదు రోజుల్లోనే ఈ సమస్యను పరిష్కరించి కొత్త టైర్లు ఇప్పించడం జరిగింది. ఈ విధంగా అనేక సమస్యలను మీడియాతో ద్వారా పరిష్కరించడం ద్వారా పరిష్కరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2023 సెక్షన్ తెచ్చారు.చట్టాన్ని తేవడం జరిగింది అలాగే కూడా 1986 కన్స్యూమర్ యాక్ట్ ను 2019 సెక్షన్ మాడిఫై చేస్తూ వినియోదారునికి అనేక హక్కులను కల్పిస్తూ సెంట్రల్ గవర్నమెంట్ చట్టాలను మార్పు చేయడం జరిగింది ప్రతి వినియోగదారు చైతన్యమై బిల్లును తీసుకొని రేట్ ఉండాలని తెలియజేస్తున్నాము. ఇంకొక్క సంఘటన మహబూబ్నగర్ రిలయన్స్ మార్ట్ మార్చిలో ధర 5000 వస్తువులు కొంటే ఒక గిఫ్ట్ ఇచ్చారు మిక్సీని ఆ గిఫ్ట్ ఇంట్లో వేలు ప్లగ్గుపెట్టిందారే ఫైర్ అయ్యి అనేక బల్బులు అన్నీ పోయాయి వెంటనే కన్స్యూమర్ ఫోరంకు రావడం జరిగింది. స్టేట్ మీడియేటర్ శ్రీ డి. గోపాల్ నారాయణా ద్వారా రెండు రోజుల్లోనే లాస్ట్ అమౌంట్ను చెల్లించి కొత్త మిక్సి ఇవ్వడం జరిగింది. కనుక ఆర్బిటేషన్, మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరించడం మన పెద్దల సభగా భావిస్తూ దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాను. ధన్యవాదాలు.

## సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**- మానసిక శారీరక దృడత్వానికి క్రీడలు ఎంతో అవసరం**
**- జిల్లా ఎస్పి రావుల గిరిధర్ ఐపీఎస్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 07 (నిజం చెపుతాం)శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ వనపర్తి వారి ఆధ్వర్యంలో స్వర్గీయ క్రీస్తు శేషులు శ్రీమతి నారమ్మ గారి నర్సిరెడ్డి మరియు బాదం పాండురంగయ్య స్మారక పురుషుల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు మా సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యుల నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు,క్రీడల నిర్వహకులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. క్రీడలలో పాల్గొనడం ఎంతో స్ఫూర్తి దాయకమని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుడ్యం మెరుగుపడటంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు, ఎం.సత్యశీలా రెడ్డి, సెక్రటరీ ఎన్ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్, దామోదర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ,ఏ రమేష్, ట్రెజరర్, బి నరసింహ, గేమ్ సెక్రెటరీ, ఎస్ మోహన్ రెడ్డి, ఎంసీ నెంబర్లు, తిమ్మారెడ్డి, రవీందర్, ఎం శ్రీనివాసులు, మరియు సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సండే ఎం.ఎల్.ఏ నుంచి మంత్లీ ఎం ఎల్ ఏఅయి నిర్మల్ అభివృద్ధి నిరోధకుడుగా మారిన ఎం ఎల్ ఏ మహేశ్వర్ రెడ్డి

**- మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 07.(నిజం చెపుతాం )నిర్మల్ ప్రజలకు అందుబాటులో ఉండకుండా సండే మండే నుంచి మంత్లీ(నెలసరి) ఎం ఎల్ ఏ గా మారి ,గెలిచి 15 నెలలు అవుతున్నా నిర్మల్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా సాధించకుండా, నేను మంత్రిగా నిర్మల్ అభివృద్ధి కోసం సాధించిన పనులను కమీషన్ మరియు ఇతర కారణాల కోసం ఎం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి ప్రాంతముకు చెందిన వారు కాదు కాబట్టి అభివృద్ధి పనులను అడ్డుకుంటూ నిర్మల్ అభివృద్ధి నిరోధకుడుగా మారిన నిర్మల్ ఎం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి అని మాజీ మంత్రి వర్యులు ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. అలాగే



సోమవారం 10 /03/2025 రోజున పాం ఆయిల్ రైతులతో

నిర్మల్ ఆర్.డి. ఓ ఆఫీసు ముందర ధర్నా కార్యక్రమము ఉంటుంది కావున అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మాజీ మంత్రి వర్యులు ఇంద్రకరణ్ రెడ్డి కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తో పాటు నిర్మల్ జిల్లా జడ్పీటీసీ ఫోరం అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్, డి సి ఎం ఎస్ డైరెక్టర్ అయిర నారాయణ రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ నిర్మల్ చైర్మన్ రాజేందర్, పి ఎ సి ఎస్ బన్సపల్లి చైర్మన్ రమణారెడ్డి,ముస్కు సత్యనారాయణ, సోన్ మాజీ సర్పంచ్ వినోద్,నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్,ఇస్మాయిల్ ,నాలం శ్రీనివాస్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వంపై పోరాడుదాం

**- మహిళలపై హింసను వ్యతిరేకించుదాం!**
**- పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి వై జానకి**
**- అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా**
**తహ శీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా**
**- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తహసిల్దార్ కార్యాలయం అధికారులకు వినతి పత్రాలు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వంపై పోరాడాలని మహిళలపై హింసను వ్యతిరేకించాలని ప్రతి శీల మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి యేనుగుల జానకి అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మణుగూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన మహిళా సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనేక సంక్షేపాల సమస్యల మధ్య ప్రపంచవ్యాప్తంగా మార్చి 8 మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని ఇంటర్ బయట తమ శక్తికి మించి శ్రమిస్తున్న మహిళల పట్ల అంతులేని వివక్ష కొనసాగుతుందని అర్ధ భూస్వామ్య వ్యవస్థ అవశేషాలతో సమాజంలోనూ కుటుంబంలోనూ నిరంతరం హింస అణచివేత కొనసాగుతోందని ముఖ్యంగా దళితులు మైనార్టీ వర్గాల చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర మతాంతర వివాహాలలో జంటలపై హింసాత్మక దాడులు హత్యలు అమానుషమైన పరువు హత్యలు సర్వసాధారణమైపోయాయని దళిత మహిళలపై లైంగిక హింస పెరుగుతొందని మహిళల హక్కులపై పితృస్వామ్య దాడి కూడా పెరుగుతోందని ఇలాంటి వాతావరణంలో మహిళా శక్తి విజయవంతంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అంతకంతకు లైంగిక హింసకూడా సమాంతరంగా పెరుగుతోందని ఆమె వాపోయారు. ఈ వివక్షత పోవాలంటే ప్రగతిశీల శక్తుల ఐక్య పోరాటాలే శరణ్యం అన్నారు. సదస్సుకు పి ఓ డబ్ల్యు డివిజన్ అధ్యక్షురాలు కోడిమే రాధా అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి సున్నం భూలక్ష్మి రాపర్తి లక్ష్మి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు తదితరులు మాట్లాడారు. అనంతరం ఐ ఎఫ్ టి యు కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు స్థానిక సమస్యలు అర్హులైన మహిళలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఆదివాసి గుడేలకు త్రాగునీరు రహదారి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, పొట్టి వ్యాపారుల ఆర్థిక అధిక దోపిడీలు అరికట్టాలని, చింతా లక్ష్మీ నగర్ గ్రామానికి త్రాగునీటితోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సింగరేణి మహిళా కాంటాక్ట్ కార్మికులకు పని భద్రత కల్పించాలని మరుగుదొడ్లు నిర్మించాలని, సింగరేణి ఎం ఎం సి లబ్ధిదారులకు వయోపరిమితి 61 సంవత్సరానికి పెంచాలని, సింగరేణి భూ నిర్వాసిత మహిళలకు ఉపాధి యాజమాన్యం ఉపాధి కల్పించాలని,హైదరాబాదులో అందాల పోటీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుమంతించకూడదని, విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్ బొల్లెం సురేష్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రామారావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు సభ్యులు గోదావరి కార్మిక సంఘం ఈ కార్యక్రమంలో కోడిమే రాధా, సున్నం భూలక్ష్మి, రాపర్తి లక్ష్మి, సోడే అచ్చమ్మ, మరలా కృపారాణి, బండ్ల కమల, ఇల్లందు రాజేశ్వరి, చల్లోజు విజయలక్ష్మి పుట్టి నరసమ్మ , సాధన పల్లి కుమారి,సంధ్య, కాటుపోయిన రమ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు,ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, సాధన పల్లి రవి, ఏ మంగీలాల్, పెనుగొండ నాగార్జున, వెంకటేశ్వర్లు,భద్రం, బన్నీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా ఎదిగి....




### ప్రస్తుతం మండల తాహసిల్దార్ గా..!

నా పేరు కొండా జానకి, తండ్రి రాజారాం తల్లి కృష్ణవేణి, నివాసం నిజామాబాద్, వ్యవసాయ కుటుంబంలో జన్మించి తండ్రి వ్యవసాయ పనులు చేస్తూ తల్లి ఎంప్లాయిమెంట్ గా పని చేస్తూన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజం చెపుతాం న్యూస్ తో ఆమె మాట్లాడారు. నేను మొదటగా 2002లో టైపిస్టుగా అపాయింట్మెంట్ అయ్యి, 2007 వ సంవత్సరంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి, 2008వ సంవత్సరం నుండి 2011 వ సంవత్సరం వరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసే, 2011 వ సంవత్సరం నుండి 2020 వ సంవత్సరం వరకు నయాబు తాహసిల్దార్ గా పనిచేసే, 2020 వ సంవత్సరం నుండి తాహసిల్దార్ గా ప్రస్తుతం లక్ష్మణ చందా మండల రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్నాను అని ఆమె తెలిపారు.

# పట్టువదలక ప్రయత్నించారు...
# ప్రభుత్వ కొలువులు సాధించారు

**-మండలంలో అధికారులంతా మహిళలే కావడం విశేషం.**
**-నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలతో... నారీ శక్తికి అభినందనలు.. శు భాభివందనాలు..**
**-నిర్మల్ డివిజన్ ప్రతినిధి,నిజం చెపుతాం తెలుగు దినపత్రిక ముత్యం ప్రత్యేక కథనం..**

(నిజం చెపుతాం న్యూస్: లక్ష్మణ చందా. మార్చ్: 7.)"అమ్మను పూజించు.., భార్యను ప్రేమించు.. సోదరికి ఆత్మీయత పంచు. ఇదే మన పూర్వికులు నేర్పించిన సంస్కారం.ముఖ్యంగా మహిళలను గౌరవించు"అని మనం వివిధ రంగాల్లో మహిళలను గౌరవిస్తూ ఉంటాం. భారతీయ సనాతన సంస్కృతిలో మహిళలకు మన ఋషులు, మునులు, శాస్త్ర గ్రంధాలు పెద్దపీట వేశారు. సృష్టికి మూలం స్త్రీ మూర్తి , అమ్మలాగా,అర్ధాంగి లాగా, ఎన్నో సేవలను అందించే మహోన్నత స్త్రీ శక్తి కి శుభాభివందనములు సమర్పిస్తూ..అదేవిధంగా మహిళా దినోత్సవం సందర్భంగా మార్చ్ 8 న ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే మహిళలు వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని నిర్మించుకుంటాం. దేశాల అభివృద్ధిలో మహిళల పాత్రను, వారు సాధించిన విజయాలని గుర్తు చేసుకుంటాం. అందులో గర్వించదగ్గ లక్ష్మణ చందా మండల కేంద్రంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళ అధికారులకు ఈ ప్రత్యేక కథనం ద్వారా వారికి నిజం చెపుతాం న్యూస్ తెలుగు దినపత్రిక ద్వారా శు భాకాంక్షలు తెలుపుతూ.. వివరాల్లోకెళ్తే నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలో అధికారులంతా మహిళలు కావటం విశేషం. వీరంతా చంద్ర న్యూస్ ద్వారా వారి వారి ప్రత్యేకతలను, వారు సాధించిన ఘనతను, వారు ఈ స్థాయికి రావడానికి వారికి సపోర్ట్ చేసిన వారిని గుర్తు చేస్తూ తెలపడం జరిగింది. మండల రెవెన్యూ అధికారుల నుండి కిందిస్థాయి వరకు లక్ష్మణ చాంద మండలంలో మహిళలు ఉండడం అభినందనీయం.. వారు సాధించిన ప్రత్యేక కథనం వారి మాటల్లో..

## సామజిక ప్రగతి దిశగా మహిళలు..

**మహిళా పురుష అనే భావన పోవాలి మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తి స్థాయిలో అమలుపరచాలి. మహిళా దినోత్సవం సందర్భంగా నిజం చెబుతాం న్యూస్ ప్రత్యేక కథనం..**

తలమడుగు మర్చి 07 ( నిజం చెబుతాం ) : స్త్రీ అంటే శక్తి స్వరూపం ఆమె ఉన్న చోట ఆనందం వెల్లివిరుస్తుంది ఇంటికి, సమాజానికి వెలుగు మహిళే నేడు స్త్రీలు అడుగుపెట్టని రంగం లేదు అన్ని రంగాలలో తమ ముద్ర వేసుకుంటూ పురుషులతో సమానంగా పనిచేస్తూ లింగ సమానత్వ సూత్రాన్ని ప్రోత్సహిస్తున్నారు.స్త్రీలు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించడంతో పాటు మహిళా సమానత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటాము.మహిళా తన జీవితంలో చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది మగవారికి సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్, పోలీస్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. అయితే ఇప్పటికి కూడా మహిళాల మీద దాడులు హత్యలు మానభంగాలు జరుగుతూనే ఉన్నాయి చట్టాలు ఉన్నా కొన్ని సందర్భలలో అవి వారికీ అందడం లేదు అనేది నిజం దీనికి ముఖ్య కారణాలు మహిళలకు గల చట్టాలు న్యాయలు వారికీ తెలియకపోవడం చదువుకోక పోవడం వల్ల వెనుకబటుకు గురి అవుతున్నారు ఇప్పటి అయినా మహిళల మేల్కొలుపు కోసం అందరం కృషి చేద్దాం ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవిద్దాం.

### గోంటిముక్కుల లక్ష్మి. మాత రమ సావిత్రి భాయి సొసైటీ ప్రెసిడెంట్. తలమడుగు



నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. అయితే భారత రాజ్యాంగం మహిళల కోసం కల్పించిన హక్కులు ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు పేరు మహిళాదీ పెత్తనం భర్తది దేశానికి స్వాతృత్రం వచ్చిన మహిళకు ఇంకా పూర్తి స్థాయిలో స్వాతృంత్రం రాలేదు మహిళా కూడా పురుషుడుకీ సమానం అని అందరు అనుకున్న రోజు మాత్రమే ఇది సాధ్యం దానికోసం అందరం కృషి చేద్దాం..

### అంజమ్మ. సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ తలమడుగు



మహిళలు మారుతున్నా ప్రపంచనీకి అనుగుణంగా ముందుకు సాగాలి ఎప్పుదు నిరాశ నిస్పృహ లోను కాకుండా ఎన్ని అడ్డకుంకులు ఎదురైనా కష్టాల కడలి దాటి తిరాగలం అనే ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలి అందుబాటులో ఉన్న ప్రతి అవకాశన్ని ఒడిసి పట్టుకోవాలి అవకాశాలు లేని సమయం లో నువ్వే ని ఆలోచన శక్తి తో ని మీద నీకు ఉన్న నమ్మకాన్ని అవకాశం గా మల్చుకొని నువ్వు తలచుకుంటే సాధించగలం అనే సంకల్పం మనల్ని ముందుకు తీసుకెళ్తుంది తమ హక్కులను సందర్భనూసారంగా వినియోగించుకోవాలి. మహిళలకు అన్ని వేళల అండగా ఉండానికి మేము సిద్ధంగా ఉన్నాం ఏ ఆపద వచ్చిన మమల్ని సంప్రదించండి

# భర్త ఎల్ రాందాస్ ప్రోత్సాహంతో ముందడుగు వేశా..!

**- రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే ఐకాన్ అవార్డు , జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత.**
**- ఎంపీడీవో రాధా రాథోడ్**



తాతయ్య, నాన్న ప్రోత్సాహంతోనే ఉద్యోగాన్ని సాధించానని ఎంపీడీవో రాధా రాథోడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజం చెపుతాం న్యూస్ తో ఆమె మాట్లాడారు. ఆమె వివరాలను పరిశీలిస్తే నా బాల్యం మొత్తం తాతయ్య ఊర్లోనే గడిచింది. నేను నిర్మల్ జిల్లా ముధోల్ మండలము మారుమూల చింతకుంట గ్రామంలో జన్మించాను. మా నాన్న బి. కిషన్ (సంక్షేమ అధికారి), మా అమ్మ ఉషాతాయి గృహిణి లకు 15 ఫిబ్రవరి 1977 వ సంవత్సరంలో జన్మించాను. తాతయ్య గారికి ఏడుగురు సంతానం. తాతయ్య గారు స్వతహగా చదువుకోకపోయినా చివరి సంతానమైన మా నాన్నగారికి ఎలాగైనా చదివించాలనే ఉద్దేశంతో దగ్గరి గ్రామమైన లోకేశ్వరంలో చదివించి సంక్షేమ అధికారిగా నియమితులయ్యారు. నా బాల్యం ఎక్కువగా తాతయ్య ఊర్లోనే గడిచింది. వారు నిత్యజీవితంలో పడుతున్న కష్టాలు, వారి యొక్క జీవన విధానము, వారు నిత్యం పడుతున్న ఇబ్బందులను కల్లరా చూసేదాన్ని. జీవిత పరివర్తన రావాలంటే చదువు ఒకటే మార్గం అని తెలుసుకొని తాతయ్య మరియు నాన్నగారి ప్రోత్సాహంతో పీజీ విద్యనభ్యసించాను. నాన్నగారి విధుల్లో భాగంగా భైంసాలో ఐదవ తరగతి వరకు, బోథ్ లో సెకండరీ విద్య, అదిలాబాదులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. తదనంతరం ఏపీపీఎస్సీ ద్వారా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సంపాదించి మొదటి పోస్టింగ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాసిపేట మండలం లో చేశాను. సిర్పూర్ టీ ,వాంకిడి ,అనిషాబాద్ ,జై నూర్,ఖానాపూర్ బోత్, బజార్ హత్నూర్ మండలాలలో విధులు నిర్వహించాను. ఆమె ఎక్కడ విధులు నిర్వహించిన ప్రభుత్వ పథకాలను చివరి వ్యక్తికి అందేలా కృషి చేసేదాన్ని. ఏ మండలానికి వెళ్లిన ఆ మండలం యొక్క విద్యా, వైద్య,ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తూ వచ్చాను. ఉమ్మడి జిల్లాలో పని చేయుట వలన నాకున్న స్వంత వైవిద్యమైన అభిరుచితో మరాఠీ,గోండి,హిందీ, ఇంగ్లీష్ భాషలలో వారితో మాట్లాడి వారికి ఇంకా చేరువై సంక్షేమ పథకాల గూర్చి వివరంగా తెలుప గలుగుతున్నాను. 1999లో ఎల్. రాందాస్ (ఉపాధ్యాయుడు) గారితో ఆమె వివాహం జరిగింది. ఆమె ఆలోచన లాగే ఆమె భర్త ఆలోచన ఉండుటవలన వారి ప్రోత్సాహం ద్వారా ఆమె రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ ఎలాంటి సందేహాలు వచ్చినా ఆమె భర్తతో పంచుకొని నివృత్తి చేసుకుంటూ వచ్చేదాన్ని అని తెలిపింది. ఈరోజు మహిళా గా వృత్తిలో కావచ్చు, కుటుంబ బాధ్యతలు కావచ్చు, మా వారి పూర్తి సహకారంతో ముందుకెళ్తున్నాను. మహిళా సాధికారత,మహిళలు అంకితభావంతో పనిచేస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఎల్లవేళలా మావారు ప్రోత్సహిస్తుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పెద్ద మండలంలో ఒకటి అయినా ఖానాపూర్ మండలంలోని మారుమూల గ్రామమైన రాగి దుబ్బ సందర్శించినప్పుడు అక్కడ తాగునీటి సమస్య నన్ను తీవ్రంగా కలిచి వేసింది గ్రామస్తులందరి తో మాట్లాడి రవాణా సౌకర్యం లేని గ్రామంలో శ్రమదానం చేయించి రోడ్డు వేయించాను. అనంతరం రెండు బోర్లు వేయించి తాగునీటి సమస్యను తీర్చడం జరిగింది. ఇప్పటికీ వారు గుర్తు చేస్తూ ఉంటారు అది చాలా ఆనందంగా ఉంటుంది బోథ్ లో విధులు నిర్వహించినప్పుడు కూడా మారుమూల ప్రాంతాల రహదారులను ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజా ప్రతినిధులు సర్పంచ్ల సహకారంతో వేయించి ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం లో భాగంగా నర్సరీలను అద్భుతంగా ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి అధికారుల ప్రశంసలు పొందాను. అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలోని మొట్టమొదటిసారిగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించి కోవిడ్ రహిత మండలం గా ప్రకటించడం జరిగింది.ఇందుకు స్వయంగా రిజ్వాన్ పాషా అదనపు కలెక్టర్, మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి ప్రశంసించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా బోత్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో అందమైన ఉద్యానవనము ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదిలాబాద్ మరియు కేంద్రం నుండి వచ్చిన బృందం అభినందించడం జరిగింది. ప్రస్తుతం నేను లక్ష్మణ చందా మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నాను. అయితే మండలంలోని బాబాపూర్ గ్రామంలో వర్షాకాలం సమయంలో అకాల వర్షానికి ఇల్లు శిథిలావస్థలో ఉన్నట్టు గమనించిన ఎంపీడీవో రాధా రాథోడ్ స్పందించి ఆ కుటుంబాన్ని ఆ ఇంటి నుండి వేరే ఇంటికి పంపించి ఉంచారు. ఆరోజు రాత్రి ఆ ఇల్లు కూలిపోవడం జరిగింది. ఒకవేళ ఆ ఇంటి నుండి వెళ్లకపోతే ఆ బాలింతరాలితో పాటు ముగ్గురు ప్రాణాలు పోయి ఉండేవని వారు వివరించారు. ఆమే సేవ తత్వం అందర్నీ కలిసి వేసింది. మరియు ఎంపీడీవో గా నా పరిధిలో ఎవరికైనా ఉపాధి కల్పించే అవకాశం వస్తే ముందుగా మహిళలకే ప్రాధాన్యం ఇచ్చి చాలామంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# పట్టు వదలక ప్రయత్నించి... ప్రభుత్వ కొలువు సాధించా- ఎస్సై సుమలత




నా పేరు భూక్యా సుమలత, తండ్రి వెంకన్న తల్లి సుగుణమ్మలకు 1994వ సంవత్సరంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించాను. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పునస్కరించుకొని నిజం చెపుతాం న్యూస్ కథనంతో పాలుపంచుకొని ఈ విధంగా మాట్లాడారు. మాది మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, వెంకటగిరి గ్రామం. నేను మా గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు పూర్తి చేసి తర్వాత 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గీతాంజలి హైస్కూల్లో పదవ తరగతి వరకు పూర్తి చేసుకున్నాను. తర్వాత ఇంటర్మీడియట్ మా బావగారు గగులోతు రామకృష్ణ ప్రోత్సాహంతో ఖమ్మంలోని శ్రీ నారాయణ కాలేజీలో పూర్తి చేశాను. తర్వాత బొమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ (ఈఈఈ) పూర్తి చేశాను. నా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో మా బావ రామకృష్ణతో వివాహం జరిగింది. ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరంలో మాకు బాబు జన్మించాడు. తర్వాత ఏంటెక్ కూడా పూర్తి చేశాను. 2018 వ సంవత్సరంలో మొదటిసారి ఎస్సై ఉద్యోగానికి ప్రయత్నించి ఎనిమిది మార్కుల తేడాతో ఉద్యోగాన్ని పొందలేక పోయాను. తర్వాత నంద్యాలలో కోచింగ్ తీసుకున్నాను. రైల్వే ఎస్సై ఉద్యోగాన్ని పరుగు పందెంలో ఈవెంట్స్ మూడు సెకండ్ల తేడాతో అది కూడా పొందలేక పోయాను. ఇది నా రెండవ ప్రయత్నం.తర్వాత మూడో ప్రయత్నంతో దిల్ సుఖ్ నగర్ లోని యూనిట్ కోచింగ్ సెంటర్లో మళ్లీ ఆరు నెలలు కోచింగ్ తీసుకుని రాత్రి పగలు కష్టపడి చదివి చివరికి ఉద్యోగాన్ని సాధించాను. ప్రస్తుతం మా వారు ఎస్ ఆర్ విద్యాసంస్థలో (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) గా పనిచేస్తున్నారు. మా బాబు మాన్విత్ ఐదవ తరగతి, మా పాప హన్సిక నర్సరీ చదువుతున్నారు. నాకు మొదట పోస్టింగ్ వరంగల్ లో పనిచేసి తర్వాత నిర్మల్ టౌన్ లో పనిచేసి ప్రస్తుతం లక్ష్మణ చందా మండలంలో ఎస్సైగా పనిచేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

## జనరిక్ ఔషధం ఉత్తమం అపోహాలు వద్దు, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 7 (నిజం చెబుతాం )జనరిక్ ఔషధం ఉత్తమం ... అపోహాలు వద్దు అని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.జన్ ఔషధీ దివాస్ సందర్భంగా ఉప్పల్ పీ హెచ్ సి లో జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ తో కలిసి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు తక్కువ ధరకు జనరల్ మందులు మెడికల్ షాప్ లో లభిస్తాయి అని అన్నారు.ప్రతి ఏటా ఔషధీ దివస్ నీ జరుపుకోవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌసిల్య రాణి, కరుణ దేవి, కెమిస్ట్ సురేష్, భోగా ప్రకాష్ సూపర్వైజర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల్ రెడ్డి ,శ్యామ్ ,బంటి మొదలగువారు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల ప్రోత్సాహంతో.. మెడికల్ ఆఫీసర్ గా

**- డాక్టర్ ప్రత్యూష.**



నా పేరు మర్మ ప్రత్యూష , మా తండ్రి రాములు, తల్లి ఉష లకు జన్మించాను. నివాసం నిర్మల్. నేను కరీంనగర్ చెలిమెడ ఆనంద్ రావు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పట్టా పొందాను. కాంటాక్ట్ బేసిక్ కింద ఆదిలాబాద్ లోని రిమ్స్ లో నాలుగు సంవత్సరాలు పనిచేసి ప్రస్తుతం లక్ష్మణ చందాలు 2023 లో చేరి ప్రభుత్వ దావఖానాలో మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నాను. మున్ముందు ప్రజలకు మరిన్ని సేవలు అందించి ప్రజల్లో ఉంటానని చెప్తున్నాను.

## తల్లిదండ్రుల ప్రోత్సాహంతో.... ఏపీవో గా..!



నా పేరు దాసరి ప్రమీల, తండ్రి భోజన్న తల్లి లక్ష్మి అనే దంపతులకు సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో జన్మించి, చదువు తెలంగాణ యూనివర్సిటీలో పిజీగా ఎం ఎస్ డబ్ల్యూ వరకు పూర్తి చేసి 2011 వ సంవత్సరంలో తానుర్ మండలంలో కాంటాక్ట్ బేసిక్ కింద ఏపీఒ గా జాయిన్ అయి , తర్వాత జైనాథ్ మండలంలో పనిచేసి, తర్వాత భైంసా మండలంలో పనిచేసి, తర్వాత ఉమ్మడి ఖానాపూర్ పెంబి మండలంలో పనిచేసి, ప్రస్తుతం లక్ష్మణ చందా మండల ఏపీఓగా పనిచేస్తున్నానని ఆమె తెలిపారు.

## సిసిగా పనిచేసి... ప్రస్తుతం ఏపీఎం గా..!



నా పేరు కొత్వాల వాణిశ్రీ, తల్లిదండ్రులు కిషన్ విజయలక్ష్మి అనే దంపతులకు 1981 సంవత్సరంలో నివాసం నిర్మల్ లో జన్మించి పిజీ వరకు చదువు కొనసాగించా నని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజం చెపుతాం న్యూస్ తో ఆమె మాట్లాడారు. నాన్న ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ అమ్మ గృహిణిగా ఉండి నన్ను చదివించి నా యొక్క చదువు స్థానిక నిర్మల్ జిల్లాలో పూర్తిచేసి 2003 ఆ సంవత్సరంలో బోథ్ మండలంలో సీసీగా పనిచేసి, 2009వ సంవత్సరంలో భైంసా మండలంలో డైరీ ఏపీఎం గా పనిచేసి, 2017 సంవత్సరంలో నర్సాపూర్ జి మండల ఇన్చార్జ్ ఏపీఎం గా పనిచేసి, 2019 వ సంవత్సరం నుండి ప్రస్తుతం లక్ష్మణ చందా మండలంలో ఏపీఎం గా పనిచేస్తున్నాను అని ఆమె తెలిపారు.

# జమ్మిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో జన్ ఔషధీ దివాస్

**- జనరిక్ ఔషధం ఉత్తమం అపోహలు వద్దు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 7 (నిజం చెబుతాం)జనరిక్ ఔషధం ఉత్తమం అపోహలు వద్దు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జన్ ఔషధీ దివాస్ సందర్బంగా జమ్మిగడ్డ పీహెచ్ సి లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారుతక్కువ ధరకు జనరల్ మందులు మెడికల్ షాప్ లో లభిస్తాయి అని ఆయన అన్నారు.ప్రతి ఏటా ఔషధీ దివస్ నీ జరుపుకోవడం అభినందనీయం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డాక్టర్ రమాదేవి డాక్టర్ విజయరాణి,లక్ష్మి నారాయణ పటేల్, కాసం మహిపాల్ రెడ్డి, కుమార్ స్వామి, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 7 ( నిజం చెబుతాం )శనివారం రోజున దేవేందర్ నగర్ ఫీడర్ మెయింటెనెన్స్ పనుల కోసం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది కాబట్టి దేవేందర్ నగర్ ఫీడెర్ పరిధిలోని దేవేందర్ నగర్ అంబేద్కర్ నగర్ గౌతమి నగర్ రాజీవ్ నగర్ అన్నపూర్ణ కాలనీ వీరారెడ్డి కాలనీ ఇంద్రానగర్ జ్యోతి నగర్ కాలనీలలో విద్యుత్ అంతరాయం ఉంటుంది అలాగే హేమ నగర్ ఫీడేర్ పరిధిలో కూడా మధ్యానం 2 గంటల నుండి 5 గంటల వరకు సాయి భవాని నగర్ గాయత్రి హిల్స్ మల్లయ్య నగర్ వాసవి నగర్ రెడ్డిస్ కాలనీ తిరుమల మెడోస్ సాన్వి అపార్ట్మెంట్స్ హేమ నగర్ లో విద్యుత్ అంతరాయం ఉంటుందికావున వినియోగదారులు అందరూ కూడా సహకరించగలరని చిలుకానగర్ ఏ ఈ తెలిపారు,

# విద్యారంగంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది




**ుజిల్లా విద్యాధికారి గోవింద రాజు లు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 07 ( నిజం న్యూస్)రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు పి ఆర్ టీ యూ నారాయణ పేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రైవేట్ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజులు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా లోని అన్ని ఉన్నత పాఠశాల ల మహిళా ప్రధానోపాధ్యాయురా ల్లు , కేజీబీవీ ఎస్ ఓ లకు సన్మానం చేసి ప్రసంగించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో మహిళా ఉపాద్యాయినీల పాత్ర కీలకంగా మారిందని, వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొంటూ, ఆడ పిల్లలు చక్కగా చదువుకొనే విధంగా ప్రతి ఒక్కరూ భాధ్యతగా మెలగాలని కోరారు. అదేవిధంగా విధంగా సమసమాజ నిర్మాణంలో మహిళలకు చక్కని ప్రాధాన్యం ఏర్పడడం శుభ సూచకమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులువై. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా టీచర్ల సంక్షేమం కోసం పి ఆర్ టీ యూ ఎల్లపుడు ముందు ఉంటుంది అని అన్నారు.ఈ సందర్భంగా మహిళా టీచర్ ల ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు పి నరసింహా రెడ్డి ఏ ఎం ఓ విద్యాసాగర్, ఆంజనేయులు, డి ఎస్ ఓ భాను ప్రకాష్,యాదయ్య శెట్టి ఎం ఈ ఓ కృష్ణారెడ్డి, అనిల్ గౌడ్, రాజు నాయక్, మహిళాఎం ఈ ఓ లు గాయత్రి, మనోరంజని, జి సీ డి ఓ నర్మదా, జి హెచ్ ఎం లు అనురాధ, అన్నపూర్ణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన




కోదాడ, ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నటువంటి ఇందిరమ్మ ఇండ్లకు పైలెట్ ప్రాజెక్టు కింద సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సొంతింటి కలను నెరవేర్చేందుకు గుడిబండ గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలు ఇల్లు లేనటువంటి అర్హులైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు చేపట్టేందుకు ముగ్గులు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, హౌసింగ్ ప్లానింగ్ ఏఈ, ఎంపీడీఓ, తాహసిల్దార్, ఎంపీ ఓ, గుడిబండ గ్రామ కార్యదర్శి, గుడిబండ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి. రఫీ, మాజీ సర్పంచ్ కురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరగాని లక్ష్మయ్య, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఓరుగంటి రామకృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికారులు పెద్దలు పాల్గొన్నారు.

# ఉప్పల్ నల్లచెరువును కబ్జాల నుంచి కాపాడండి

**- భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోండి,**
**- చెరువు పరిరక్షణకు చుట్టూ కంచెను నిర్మించండి,**
**- ఇళ్లు, ప్లాట్లు కోల్పోయే వారికి పరిహారం చెల్లించండి,**
**- హైడ్రా కమిషనర్ ను కూలిన కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 7 ( నిజం చెబుతాం )ఉప్పల్ నల్లచెరువు 2007కు పూర్వం నిండు కుండ వలె ఉండేదని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. నేడు చెరువు మూడు వైపులా కబ్జాలకు గురయిందన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని చెరువు పరిరక్షణకు కంచెను నిర్మించాలని కోరారు. చెరువు పరిరక్షణకు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. ఉప్పల్ నల్లచెరువు పరిరక్షణపై కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పలు విషయాలను వివరించారు. నల్లచెరువు వరంగల్ జాతీయ రహదారి పక్కన సుమారు 120 ఎకరాల విస్తీర్ణంతో కళకళలాడుతూ ఉండేదన్నారు. ఉప్పల్, మేడిపల్లి రెవెన్యూ(గతంలో ఘట్‌కేసర్) మండలాల పరిధిలో ఉందన్నారు. ఇది ఉప్పల్, బోడుప్పల్ ప్రాంతాలకు మధ్యలో ఉందని తెలిపారు. నల్ల చెరువు ఎప్పుడు నిండుగా ఉండటంతోనే ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటకుండా కాపాడుతుందన్నారు. 2007 కు ముందు పద్ధతి ప్రకారం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను రెవెన్యూ, ఇరిగేషన్, లేక్స్ విభాగం, హెచ్‌ఎండీఏ విభాగాల అధికారులు సంయుక్తంగా గుర్తించేవారని గుర్తు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన హద్దు రాళ్లను కూడా పెట్టేవారన్నారు. 2008 నుంచి బోడుప్పల్ వైపుకు నల్లచెరువులో కబ్జాలు మొదలయ్యాయి. అయినప్పటికీ నాడు ఘట్‌కేసర్ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఉప్పల్ రెవెన్యూ విభాగం అధికారులు ఘట్‌కేసర్ వారి మీద నెట్టేసి తమకేం పట్టనట్టుగా వ్యవహరిస్తూ వచ్చారన్నారు. పొత్తుల చెరువు కావడంతో ఉప్పల్, ఘట్‌కేసర్ రెవెన్యూ విభాగాల అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు మొదలయ్యాయని గుర్తు చేశారు. రెండు ఏళ్లల్లోనే బోడుప్పల్ వైపుకు ఏకంగా చెరువును పూడుస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. 2011లో మరో కొందరు బోడుప్పల్ వైపు చెరువులో రాత్రికి రాత్రే మట్టిపోసి పూడ్చేసి కబ్జాకు పాల్పడ్డారన్నారు. నాటి తహశీల్దార్ లచ్చిరెడ్డి ఈ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు బనాయించారని గుర్తు చేశారు. పూర్తి స్థాయిలో చెరువును సర్వే చేయించి కబ్జాలను గుర్తించారని తెలిపారు. దీనికి సంబంధించిన మ్యాప్‌లను సైతం సిద్ధం చేయించారన్నారు.2017-18లో గత ప్రభుత్వం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.11 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులను ఏమీ చేపట్టలేదన్నారు. చెరువు మధ్యలో నుంచి కట్ట (బండ్) ను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. పనులు చేయకపోగా నిధుల వృధాతో పాటు చెరువు కబ్జాకు తెర లేపారని గుర్తు చేశారు. దీంతో చెరువు మూడు వైపులా సుమారు 35 ఎకరాలకు పైగా చెరువు భూమి కబ్జాకు గురవుతూనే ఉందన్నారు. కొందరు చెరువులో మట్టిపోసి అద్దెలకు ఇచ్చుకొని లక్షల రూపాయలు ఈ రూపంలో తీసుకుంటున్నారని తెలిపారు. బోడుప్పల్ వైపుకు మళ్లీ ఇళ్ల నిర్మాణాలను చేస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. నల్లచెరువు లోపల ఒకరు ఏకంగా మట్టిపోసి ఓ ప్రార్థన మందిరాన్ని కూడా నిర్మించినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. మందిరం ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు మూడు వైపులా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వివరించారు. చిన్న చిన్న ప్లాట్లను చేసి పేదలకు అమ్ముతు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. చెరువును ఇప్పుడు కాపాడకపోతే మిగిలే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రెవెన్యూ, ఇతర విభాగాల వద్ద తప్పుడు మ్యాప్‌లు ఉన్నాయన్నారు. 2010-11కు పూర్వం ఉన్న మ్యాప్‌లను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చెరువులో ఉన్న కబ్జాలను తొలగించాలన్నారు. చెరువు పరిరక్షణకు చెరువు మధ్యలో ఉన్న బండ్(కట్ట) బయట హద్దులను గుర్తించి చెరువు చుట్టూ పరిరక్షణకు కంచెను ఏర్పాటు చేయాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 7 ( నిజం చెబుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, మహిళా సాధికారత విభాగం నుండి డా.ఎన్ రాజశ్రీ సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే నిజమైన సాధికారత సాధ్యమన్నారు. కన్వీనర్ డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ ఆర్థిక సాధికారతతో మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలని కోరారు. ఆంగ్ల సహాఆచార్యులు డా. జి.తిరుపతయ్య "ఆడపిల్లననీ" అనే గీతం ఆలపించారు. అకడమిక్ కోర్డినేటర్ కె.గీత మాట్లాడుతూ జెండర్ స్పృహ కలిగి ఉండాలని, స్త్రీ పురుష పరస్పర అవగాహన, సర్దుబాటు, మద్దతు తోనే సహజీవని సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా సిబ్బందిని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు సన్మానించుకున్నారు. మహిళా సాధికారత విభాగం నుండి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, డా.ఎస్ యమునారాణి, వి.అరుణ, జి.శ్రీదేవి, జి.మమత పాల్గొనగా , అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, డా.వి.చంద్రకళ, పి.ధనలక్ష్మి, పి.వెంకటేశ్వర్లు, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మెహెందీ పోటీలలో ఎ. భవాని(బికాం), పి ప్రనూష (బిఎస్సీ), ఆర్ సంధ్య (బిఎస్సీ), శ్రేయ (బిఏ) లను విజేతలుగా ప్రకటించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేశారు.

# బ్యాంక్ అధికారులు సరైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలి

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ .**






నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 07 ( నిజం న్యూస్)జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల పలు ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లా నందు జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు తరచుగా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో దొంగతనాలు లేదా మోసాలకు గురయ్యే అవకాశాన్ని అరికట్టేందుకు సెక్యూరిటీ అలారం వ్యవస్థ తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని మరియు బ్యాంకుల వద్ద ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డ్స్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక మొత్తంలో బ్యాంకులకు నగదు బదిలి మరియు తీసుకొచ్చే సమయంలో పోలీసుల భద్రత తీసుకోవాలని కోరారు. ఏటీఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని,బ్యాంకు అధికారులు ఎమర్జెన్సీ సమయంలో డయల్ 100 లేదా 24/7 నారాయణపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బ్యాంకుల దగ్గర లోపల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.బ్యాంకు పరిసరాలలో, ఏటీఎం ల వద్ద పెట్రోలింగ్ పెంచడం జరిగిందని, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, సైబర్ నేరాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేంద్రర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు, బ్యాంకు మేనేజర్లు, తది తరులు పాల్గొన్నారు.

# రాజకీయ సామాజిక సేవలో "వీరబోయిన రజిత "గౌడ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 7( నిజం చెబుతాం)ఓ వైపు గృహిణిగా ఉంటూనే మరోవైపు సామాజిక కార్యక్రమాలు, అదే విధంగా రాజకీయాల్లో చురుకుగా పాలు పంచుకుంటున్నారు. వీరబోయిన రజిత,తెలంగాణ ప్రస్తుత కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని నసురుల్లాబాద్, అనే గ్రామంలో జన్మించిన,ఇమెది మద్య తరగతి కుటుంబం. వివాహ అనంతరం హైదరాబాద్ కు తరలివచ్చారు. భర్త లక్ష్మణ రాజు వ్యాపార రంగంలో ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు భువన కృతి, అభయ్ చక్రధర్, ఆమె రాజకీయాల పట్ల ఆసక్తితో పనిచేస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అఖిలా భారత గౌడ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలుగా ఉన్న ఆమె చాలా చరుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ఉంటారు. గౌడ సంఘానికి సంబంధించిన సమస్యల పరిష్కారం, రాజకీయ కార్య కలాపాలతో ఓ వైపు పనిచేస్తూ మరోవైపు సామాజిక సేవలు చేస్తుండడం విశేషం. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ఆమె రాష్ట్రంలోని పలు కల్లు గీత కార్మికుల కోసం తనవంతు కృషి చేస్తుంటారు. అలాగే అర్హులకు వృద్ధాప్య పించన్లు, తాటి చెట్ల మీద ప్రమాదవశత్తూ పడిపోయిన వారికి అందచేయాల్సిన పరిహారం తదితర అంశాల్లో ఎమ్మెల్యే, మంత్రుల చుట్టూ తిరిగి వారికి అందేలా పని చేస్తుంటారు. కల్లు గీత కార్మికులు తీసి అమ్ముకునే కల్లు విషయంలోనూ ఆమె తనవంతు కృషి చేస్తూ అమ్ముకునేలా ప్రోత్సహిస్తున్నారు.వాస్తవంగా కల్లు ఒకరోజు కంటే ఉండదు. చాలా సంవత్సరాలుగా గీత కార్మికుల కృషి నేపథ్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్లోని నెక్లెస్ రోడ్ మీద నీరా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పిన విషయం తెలిసిందే. దీంతో గీత కార్మికులు తాము తీసిన కల్లును ఇక్కడకు పంపించి అమ్ముకునే వెసులు కల్పించారు, కాంగ్రెస్ పట్ల ఆకర్షితురాలై పార్టీలోకి వచ్చిన ఆమె అదే ఒరవడిని కొనసాగించారు. ముఖ్యంగా తాను నమ్ముకున్న పార్టీ విజయానికి కృషి చేయడంతోపాటు తన చుట్టూ తిరిగే ..ప్రధానంగా నమ్మి వచ్చిన పలువురు మహిళలకు సైతం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఆమె తమ పార్టీ అభ్యర్థులకు ప్రభుత్వం నుంచి అందే పలు పథకాలను అందించడంలోగానీ, గృహాలు ఇప్పించడంలో అలాగే పలువురు అనారోగ్యం పాలైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించడంలోగానీ ఆమె కృషి అభినందనీయం. విజయానికి విస్తృతంగా పనిచేశారు. ఆ పార్టీకి అంకితభావంతో పనిచేసిన ఆమె ఎందరికో తనవంతు చేయూత అందించారు.సంబంధిత ఎమ్మెల్యేల దృష్టికి ఆయా కాలనీల సమస్యలు తీసుకుని వచ్చి తాగునీరు, డ్రైనేజీ, రేషన్ కార్డులు..ఒకటేమిటీ ఎవరికి ఏ అవసరం వచ్చినా తనవంతు ప%%నిచేసి పరిష్కారం చేసేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాగే ఆర్థికంగా చితికిపోయిన మహిళలకు తమ కాళ్లమీద తాము నిలబడేందుకు వీలుగా వారికి తనవంతు సాయాన్ని అందిస్తున్నారు.